19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

బుధవారం 10 డిసెంబరు 2025 | పేజీలు 8

## గ్రామీణ రహదారులకు
# మహర్దశ

### నియోజకవర్గంలోని రహదారుల నిర్మాణానికి రూ.21.66 కోట్ల నిధులు మంజూరు

### గత ప్రభుత్వ హయాంలో మరమ్మతులకు నోచుకోని పంచాయతీరాజ్ రోడ్లు

### సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు: మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజకవర్గానికి పంచాయతీరాజ్ శాఖ నుంచి కీలకమైన రోడ్ల నిర్మాణ పనులకు ప్రభుత్వం నుంచి రూ 21.66కోట్ల నిధులు మంజూరైనట్లు ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లకు నియోజకవర్గ ప్రజల తరఫున మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మరమ్మతులకు నోచుకోని పంచాయతీరాజ్ రోడ్లను పునర్నిర్మించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఇందులో భాగంగానే అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి పలు రోడ్లకు ప్రభుత్వం నిధులు మంజూరు చయడం జరిగిందన్నారు.



రూ. 1.93 కోట్లతో దైవాలరావూరు నుండి పమిడిపాడు వరకు (వయా బొల్లవరప్పాడు) రోడ్డు అభివృద్ధి, రూ. 2.28 కోట్లతో ఎన్.ఆర్.టీ రోడ్డు నుంచి బొడ్డువానిపాలెం వరకు రోడ్డు నిర్మాణం. రూ. 1.60 కోట్లతో ఎంఆర్ రోడ్డు నుంచి ఓల్డ్ మద్రాస్ రోడ్డు వరకు (వయా కె. రాజుపాలెం, కొరిశపాడు మండలం) రోడ్డు అభివృద్ధి, రూ. 4.10 కోట్లతో కొండమంజులూరు గ్రామం నుండి కల్లంవారిపాలెం గ్రామం వరకు

మిగతా 6లో



# వరుసగా నాలుగోసారి ఏకగ్రీవం

### ఏపి ఎన్‌జివో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా శరత్‌బాబు, కృష్ణారెడ్డి

### జిల్లా నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం, అభినందనల వెల్లువ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఏపి ఎన్జీవో అసోసియేషన్ ప్రకాశం జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవం అయ్యింది. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా వరుసగా నాల్గోసారి కె.శరత్ బాబు, అర్‌సిహెచ్ కృష్ణారెడ్డిలు ఎన్నికయ్యారు. ఎపి యన్‌జిజిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా ఎన్నికల నామినషన్ల ప్రక్రియ మంగళవారం ఒంగోలుకెన్‌జిఓ సంఘ భవనంలో జరిగాయి. ఈ



సందర్భంగా జరిగిన నామినేషన్ల ప్రక్రియ అనంతరం ఒక్కొక్క పోస్టుకు



ఒక్కో అభ్యర్ధి నామినేషన్ దాఖలు పరచగా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నిక

మిగతా 8లో

## నగరాభివృద్ధికి ప్రతిపాదనలు
# సిద్ధం చేయాలి

### అధికారులకు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశాలు

### నగరంలో పలు అభివృద్ధి పనుల పరిశీలన, విస్తృత పర్యటన



8 లో...



3 లో...

### కంగారు మదర్ కేర్ యూనిట్‌ను పరిశీలించిన తెనాలి వైద్య బృందం



8 లో...

### శ్రీ హరిహరక్షేత్రంలో నేడు శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం

# ప్రజలకు సురక్షిత తాగునీరందించాలి

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చూడాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రాజాబాబు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి జల సురక్ష, స్కబ్ టైఫస్ జ్వరాలు, ప్రధాన మంత్రి సూర్యఘర్, గృహనిర్మాణాలు, క్యాటిల్ షేడ్స్ నిర్మాణాలు, అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై జిల్లాకలెక్టర్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలకు త్రాగునీ సురక్షితమైన త్రాగునీరు అందించ డానికి జలసురక్ష మాసంగాఈ నెల రోజులు పాటు త్రాగునీటి పథకాలను పరిశుభ్రం చేయటం, పైప్ లైన్లు, త్రాగునీటి బోర్లు మరమ్మత్తులు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామని ఆయన చెప్పారు. జిల్లాలో



856 ఓవర్ హెడ్ ట్యాంకులు ఉంటే ఇప్పటికే 500కుపైగా త్రాగునీటి ట్యాంకులను శుభ్రపరచడం జరిగిందని కలెక్టర్ చెప్పారు. మిగతావి కూడా ఈ నెల చివరిలోగా శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో స్కబ్ టైపస్ జ్వరం గురించి ప్రజలు ఆందోళన చెందకుండా అవగాహన కల్పించాలని ఆయన అధికారు లను ఆదేశించారు. జిల్లాలోనిఅన్ని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచిత వైద్య సేవలు, మందులు అందుబాటులో

మిగతా 6లో

# ఉత్పత్తి రంగాల వైపు బ్యాంకర్లు దృష్టి సారించాలి

### స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు ప్రోత్సాహం ఇవ్వాలి

### జిల్లాస్థాయి బ్యాంకర్ల కమిటీ సమీక్ష సమావేశంలో కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

సూర్యప్రతినిధి, బాపట్ల

ఉత్పత్తి రంగాల వైపు బ్యాంకర్లు దృష్టి సారించాలని, జీవనోపాధుల వృద్ధికి అధిక రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. జిల్లాస్థాయి బ్యాంకర్ల కమిటీ సమీక్ష సమావేశం కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన

మిగతా 6లో



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# జాతీయస్థాయి యోగా పోటీలకు బాపట్ల నియోజకవర్గం

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రతిష్టాత్మకంగా నిర్వహించి యోగా విశిష్టతను ప్రపంచానికి చాటి చెబుదాం బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజుబాపట్ల మండల పరిధిలోని జిల్లెళ్ళమూడి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన జిల్లెళ్ళమూడి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం డిసెంబర్ 27,28,29 తేదీలలో శ్రీ విశ్వజననీ పరిషత్ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి యోగాసన పోటీలు జరగనున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి చేయాల్సిన ఏర్పాట్లను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ బాపట్ల మండలం జిల్లెళ్ళమూడి గ్రామంలో జాతీయస్థాయి యోగాసన పోటీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఎంపిక కాబడిన అభ్యర్థులు ఈ పోటీలకు తరలి రానున్న నేపథ్యంలో వారికి వసతి,బస, భోజనం తదితర ఏర్పాట్లు అదేవిధంగా పోటీలు జరిగే ప్రదేశం, సభాస్థలి వంటి వివిధ ఏర్పాట్లపై ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు గారు సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున పలువురు మంత్రులు, అతిథులను ఆహ్వానించి , ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం ద్వారా యోగ విశిష్టతను మరో మారు సమాజానికి చాటిచెప్పే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఆంధ్ర యోగ అసోసియేషన్ అధ్యక్షులు కళ్ళం హరినాద్ రెడ్డి, కార్యదర్శి అల్లాడి రవికుమార్, వివేకా సర్వీస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళీకృష్ణ, ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం, శీలం శ్రీనివాసరావు, రెడ్డి నాగరాజు, డాక్టర్ సిద్ధార్థ, వీరభద్ర రావు, పిన్ని బోయిన శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.





## వృద్ధులకు చెప్పులు, గొడుగులు పంపిణీ

పర్చూరు మేజర్‌న్యూస్:రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్, పర్చూరు ఆధ్వర్యంలో మంగళవారం వెలగా శ్రీరాం ప్రసాద్ గారి 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని, వారి కుమార్తె చార్వాణి ఆర్థిక సహాయంతో బృందావనం నాగులపాలెంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు చెప్పులు, గొడుగులు, వీల్‌చైర్ అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్, ముఖ్య అతిథి నాగభైరు శ్రీనివాసరావు చేతుల మీదుగా పంపిణీ జరిగింది.చార్వాణి గతంలో కూడా రోటరీ సేవా కార్యక్రమాలకు విశేష సహాయం అందించినట్లు క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు, ట్రెజరర్ పంబి సదానంద రెడ్డి, సభ్యులు కె.ఎస్.ఆర్.కె. ప్రసాద్, పాబోలు ఉదయభాస్కర్, కోట శ్రీనివాసరావు, భవనం రాజగోపాల్ రెడ్డి, కోడూరి సుబ్రహ్మణ్యచారి, నాగుబడి సుబ్బారావు మరియు ఆశ్రమ నిర్వాహకులు భవనం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఆశ్రమ నిర్వాహకులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## 11న మండల ప్రజా పరిషత్ కో ఆప్షన్ సభ్యుని ఎన్నిక




వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వేమూరు మండల ప్రజా పరిషత్ కో ఆప్షన్ సభ్యుని ఎన్నిక ఈనెల 11వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవికుమార్ తెలియజేశారు.మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమూరు మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మృతి చెంది ఉన్నందున ఏర్పడిన ఖాళీని భర్తీ చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు.అందులో భాగంగా ఈ నెల 11వ తేదీ ఉదయం 10 గంటలకు నామినేషన్ల స్వీకరణ,12 గంటలకు నామినేషన్ పరిశీలన,12 గంటల నుంచి ఒంటిగంట వరకు నామినేషన్ల ఉపసంహరణ జరుగుతుందన్నారు. అనంతరం సభ్యులచే కోఆప్షన్ సభ్యుని ఎన్నిక జరుగుతుందని ఈ ఎన్నికకు మండలంలోని ఎంపీటీసీ సభ్యులందరూ తప్పక హాజరు కావాలని ఎంపీడీవో రవికుమార్ తెలియజేశారు.



## కార్యకర్తకు అండగా భీమా పథకం

రేపల్లె మేజర్‌న్యూస్: కార్యకర్తల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. మంగళవారం రేపల్లె నియోజకవర్గం నగరం మండలం ఈదుపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యురాలు పాలెం పియో ప్రమాదం వల్ల చనిపోయారు. మృతురాలి కుటుంబానికి సంతాపం తెలిపిన అనగాని సోదరులు ఆ కుటుంబం మనిషిని కోల్పోయిన బాధతో పాటు ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బందులు పడతారని పార్టీ కార్యకర్తలుగా దీర్ఘ కాలం పనిచేసిన కుటుంబానికి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆమెకు పార్టీ భీమా రూ 5,00,000/- వచ్చేందుకు కృషి చేసారు. ఆ చెక్కును వారి భర్త పాలెం నాగేశ్వరరావుకు మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అంద చేశారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం పాలక మండల సభ్యులు జీవీ నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అనగాని సోదరులకు ముస్లిం సోదరులు కృతజ్ఞతలు

రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలోని 26వ వార్డులో షాదీఖానా నిర్మాణానికి మైనారిటీ గ్రాంట్ ద్వారా 30 లక్షలు కేటాయించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆయన సోదరులు శివప్రసాద్ లకు మంగళవారం కమిటీ అధ్యక్షులు షేక్ జమీర్, వైస్ ప్రెసిడెంట్ షేక్ నాగూర్, సెక్రటరీ మొహిద్దీన్ మస్తాన్, ట్రెజరర్ షేక్ ముబీన్ ముస్లిం పెద్దలు అనగాని శివప్రసాద్ ను కలిసి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## శక్తి యాప్‌పై విద్యార్థులకు అవగాహన



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని హోలీ ఫెయిత్ పాఠశాలలో శక్తి విద్యార్థిని విద్యార్థుల కు అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. జిల్లా ఎస్పీ బి.ఉ మామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల డి.ఎస్.పి మోయిన్ సూచనలతో అద్దంకి సిఐ సుబ్బరాజు, యస్ ఐ. పి.వి. నరసింహ రావు, చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం యస్ ఐ. హరి బాబు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ సుబ్బారావు శక్తి యాప్ గురించి వివరిస్తూ ఈ యొక్క యాప్ అత్యవసర సమయంలో మహిళలకు తక్షణ సహాయం పొందేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుంది. గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ గురించి తెలియజేస్తూ సైబర్ నేరాల నేపథ్యంలో విద్యార్థులకు సోషల్ మీడియా లో ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్ లలో వచ్చే ఫేక్ న్యూస్ లతో అప్రమత్తంగా ఉండాలని చెప్పారని హెల్ప్ లైన్ నెంబర్లు 100,112 కాల్ చేసిన ఎడల వెంటనే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో అద్దంకి టౌన్ సి.ఐ.శ్రీ సుబ్బరాజు ,యస్. ఐ. పి.వి. నరసింహ రావు, ఎ.యస్. ఐ, మహిళా కానిస్టేబుల్, చీరాల సబ్ డివిజన్ శక్తీ టీమ్ సభ్యులు యస్. ఐ. హరి బాబు , కె.సుబ్బారావు మరియు ప్రధానోపాధ్యాయులు పి. హెప్సిబా అరుణ్ కుమార్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కూడా పాల్గొనడం జరిగినది.



## పేదలకు నిత్యావసరాల పంపిణీ

వేటపాలెం, మేజర్‌న్యూస్: సమాజంలో ఎవరూ ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో వేటపాలెం మండలం కొత్తపేట టైలర్స్ కాలనీలో స్థానిక నాయకుడు తన్నీరు ప్రసాద్ మంగళవారం సేవా కార్యక్రమం నిర్వహించారు. పేద మరియు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల కోసం బియ్యం, నూనె వంటి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తన్నీరు ప్రసాద్ మాట్లాడుతూ, "పేదల సంక్షేమం కోసం ఎప్పటికప్పుడు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాను. అవసరం ఉన్నవారికి అండగా నిలవడం సామాజిక బాధ్యత" అన్నారు. కాలనీలోని పేద కుటుంబాల పరిస్థితులను వ్యక్తిగతంగా పరిశీలించానని, అవసరమైతే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు.సహాయం అందుకున్న కుటుంబాలు తన్నీరు ప్రసాద్ సేవా భావాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక నాయకులు బత్తుల రామారావు, మారుబోయన శ్రీనివాసరాజు, మన్నేం బాజీబాబు, మాజీ వార్డు సభ్యులు చింతలపూడి తులసీరాం, ఉప్పురేటల శ్రీనివాస రావు, మన్నేం సాయిబాబు, మహిళా నాయకురాలు ఉదయగిరి మంగమ్మ, చుండూరు సాంబయ్య, చుండూరు శ్రీనివాసరావు, తన్నీరు రాము తదితరులు పాల్గొన్నారు.

## జిపిఎస్ నిబంధనపై రైతుల ఆగ్రహం



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: రైతులు పండించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా మిల్లర్లకు ధాన్యాన్ని తరలించాలంటే జిపిఎస్ చేసిన ట్రాక్టర్లను మాత్రమే వినియోగించాలని ప్రభుత్వం నిబంధనలు పెట్టడం పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని దళారుల చేతికి అందకుండా ప్రభుత్వం ద్వారా ధాన్యాన్ని అమ్ముకునేందుకు ప్రభుత్వం విధించిన నిబంధనలు రైతులను ఆగ్రహానికి గురిచేస్తున్నాయి. హార్వెస్టర్లతో సేకరించిన ధాన్యాన్ని రోడ్డుకు తరలించి వారం రోజులు ధాన్యాన్ని ఎండబెట్టి అమ్ముకోవాలని రైతు ఆలోచిస్తున్న నేపథ్యంలో కాటాలు వేసిన ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలంటే జిపిఎస్ చేసిన ట్రాక్టర్ల నే వినియోగించాలని నిబంధనలు పెట్టడం విడ్డూరంగా ఉందని రైతులు వాపోతున్నారు.ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఉన్నప్పటికీ జిపిఎస్ చేసిన ట్రాక్టర్లు ఒకటి రెండు తప్ప మిగిలిన వారు చేయించలేదని,ఈ కారణంగా ధాన్యాన్ని మిల్లర్లకు తరలించేందుకు రైతన్నలు పడరాని పాట్లు పడుతున్నారు.ఇప్పటికైనా రైతుల ఇబ్బందులను గుర్తించి ట్రాక్టర్లకు విధించిన జిపిఎస్ నిబంధనలను సడలించాలని రైతుల కోరుతున్నారు.



## 25 లక్షల రుణాల పంపిణీ

చిన్నగంజాం మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలంలోని సంతరావు గ్రామం యూనియన్ బ్యాంక్ పరిధిలో మంగళవారం మొత్తం 25 లక్షల రూపాయల రుణాలను బ్యాంకు అధికారులు లబ్ధిదారులకు అందజేశారు. లఘుపతి వీధికి చెందిన పది మందికి లక్ష రూపాయలు చొప్పున మొత్తం 10 లక్షల రుణాలు మంజూరు కాగా, మరో ఓ మహిళా సభ్యురాలికి పీఎంఈజీపీ కింద 15 లక్షల రూపాయల శాంక్షన్ లెటర్ అందజేశారు.ఈ సందర్భంగా బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ మనోజ్ మాట్లాడుతూ, లభించిన ఈ రుణాలను జీవనోపాధి అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. పీఎంఈజీపీ కింద మంజూరైన 15 లక్షల రుణం టెంట్ హౌస్ ఏర్పాటు కోసం ఇవ్వబడిందని తెలిపారు.మాజీ జెడ్పిటిసి యార్లగడ్డ లక్ష్మీ మాట్లాడుతూ, గ్రామాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు ఇటువంటి రుణాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఏపీఎం సుబ్బారావు కూడా మాట్లాడుతూ, పీఎంఈజీపీ రుణాలు గ్రామీణ యువతకు కొత్త మార్గాలు సృష్టిస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిసి మాధవి, వివోఏలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్‌లో ఎంటర్‌పెన్యూర్షిప్ అవేర్‌నెస్ ప్రోగ్రాం




వేటపాలెం మేజర్ న్యూస్ : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఎంటర్‌పెన్యూర్షిప్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో యం.బి.ఎ విద్యార్థుల కోసం ఒక రోజు అవేర్‌నెస్ వర్క్‌షాప్‌ను నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు సంయుక్త ప్రకటనలో తెలిపారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డా. కె. జగదీశ్‌బాబు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఒంగోలు రుడ్‌సెటి డైరెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి పాల్గొని విద్యార్థులకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవసరమైన లక్షణాలు, సమాజంలో పారిశ్రామికవేత్తల పాత్ర, అవకాశాలపై విపులంగా వివరించారు. తగిన లక్ష్యాలను నిర్ణయించుకుని, సమయ పాలన పాటిస్తూ, సమగ్ర సమాచార సేకరణతో పరిశ్రమ లేదా వ్యాపారాన్ని ముందుకు నడిపితే ఎవరైనా ఉత్తమ పారిశ్రామికవేత్తగా ఎదగవచ్చని విద్యార్థులకు సూచించారు. పరిశ్రమల నిర్వహణలో టీమ్‌వర్క్ ప్రాధాన్యత, కొత్త పరిశ్రమలకు లభించే బ్యాంకు రుణ సదుపాయాలు, రాయితీల గురించి వివరంగా తెలిపారు. వర్క్‌షాప్‌కు డా. యస్. చాంద్ బాషా కోఆర్డినేటర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో యం.బి.ఎ విభాగాధిపతి డా. ఆర్. ఇమ్మానియేల్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఐటియు మహాసభలను విజయవంతం చేయాలి




బల్లికురవ, మేజర్‌న్యూస్: ఈ నెల 31 నుండి నూతన ఏడాది జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు ఆలిండియా మహాసభలను విజయవంతం చేయాలని బాపట్ల జిల్లా సిఐటియు ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. మంగళవారం గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా దినోత్సవంలో పాల్గొన్న అనంతరం,వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిఐటియు ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర రాష్ట్రంలో మహాసభలు నిర్వహించడం జరుగుతుందని, ఉక్కునగరం విశాఖ పట్నంలో ఈ మహాసభలు నిర్వహించడంలో ఓ ప్రత్యేకతను సంతరించుకుంది అన్నారు. కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడు బిల్లు తీసుకొచ్చి, కార్మికుల గొంతు నొక్కే విధంగా కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులు బానిసలుగా భావించే విధంగా పెట్టుబడుదారులకు లాభాలు చేకూర్చే దానికోసం ఈ విధానాలు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుందని, దీనికి వ్యతిరేకంగా రాబోయే కాలంలో కార్మిక వర్గం ఐక్యపోరాటాలకు పిలుపునిచ్చే విధానం కోసం ఈ మహాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు.కార్మిక వర్గం యావత్తు, రైతులు, ప్రజలు,అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ మహాసభలను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ యూనియన్ గుంటుపల్లి నాయకులు జి.వరలక్ష్మి, బి.శివలీల, షేక్ అల్లాభి, మరియకుమారి, భారతి, గోపికారాణి, నాగమల్లిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తి సిఐను కలిసిన డాక్టర్ మద్దాళి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి సి.ఐ దాసరి ప్రసాదను మంగళవారం పోలీస్‌స్టేషన్లో చీమకుర్తి పట్టణానికి చెందిన శ్రీ అభయ సేవ ఫౌండేషన్, శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మద్దాళి మాధవరావు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. దండలతో సత్కరించి వారిని వేదమంత్రాలతో శ్రీ అభయాంజనేయస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదించారు. గత 30 సంవత్సరాలుగా చీమకుర్తి పట్టణంలో శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవ ఫౌండేషన్ సంస్థలను స్థాపించి విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు సిఐకి డాక్టర్ మద్దాళి మాధవరావు తెలిపారు.



## పేదలకు భోజనం ఏర్పాటు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆవరణమునందు కొమరోలు మండలం ఇడమకల్లు గ్రామానికి చెందిన బొంత నారాయణమ్మ జ్ఞాపకార్థం వారి శ్రీవారు సోమవారం బొంత నారాయణరెడ్డి పేదల ఆకలి దృష్టిలో పెట్టుకొని ఆకలి నింపమని చెప్పారని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు తెలిపారు. ఎవరైనా మీ తల్లి తండ్రులు పేర్ల మీద మీ మీ బిడ్డల పేర్ల మీద జ్ఞాపకార్థం కావచ్చు పుట్టినరోజులు కావచ్చు తెలియజేసినట్లయితే రైల్వే స్టేషన్ దగ్గర, శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం గిద్దలూరు కాశిరెడ్డికుంట నందు కూడా ప్రతి బుధవారం ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివరాలకు 9441932390 సెల్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## కంగారు మదర్ కేర్ యూనిట్ తెనాలి వైద్యబృందం పరిశీలన



కనిగిరి, మేజర్‌న్యూస్: గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా, జిల్లా డిసిహెచ్ఎస్ ఆదేశాల మేరకు తెనాలి జిల్లా ఆసుపత్రి వైద్య బృందం, పీడియాట్రిషన్, గైనకాలజిస్టు, ఇద్దరు స్టాఫ్ నర్సులతో కలిసి మంగళవారం కనిగిరి ఏరియా వైద్యశాలలోని ఎమ్ ఎన్ సి యు మరియు ఆపరేషన్ థియేటర్‌ను సందర్శించారు.ఈ విభాగాలను ఇంత అభివృద్ధి చెందేలా ఎలా రూపొందించారు? నిర్మాణానికి అవసరమైన నిధులు ఎక్కడి నుండి వచ్చాయి? ప్రభుత్వ ఫండ్స్ ఏమైనా విడుదల య్యాయా?” అని వివరాలు కోరారు.దీనికి సంబ ంధించి ఆసుపత్రి సిబ్బంది వారు, కనిగిరి నియోజకవర్గ శాసన సభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేక శ్రద్ధతో, తన స్వంత నిధులతో ఈ ఎమ్ ఎన్‌సియు, ఆపరేషన్ థియేటర్‌ను అభివృద్ధి చేసిన విషయంను వైద్య బృందానికి తెలియజేశారు. అభివృద్ధి చేసిన సౌకర్యాలను పరిశీలించిన వైద్యబృందం డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని ప్రశంసిస్తూ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరిండెంట్ ఎమ్ సి వెంకట సుబ్బయ్య ఉన్నారు.

## కెవిఎన్ఎల్ ప్లస్ కళాశాలను సందర్శించిన కదిరి బాబురావు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె కదిరివెంకటనరసయ్య లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ప్లస్ కళాశాలను మంగళవారం కనిగిరి మాజీఎమ్మెల్యే, వైసిపి విశాఖ పార్లమెంట్ పరిశీలకులు కదిరిబాబురావు సందర్శించారు. ఈ సందర్భంగా ప్లస్ కళాశాలలో విద్యార్థుల నమోదు విద్యాబోధన మౌళికవసతులు గురించి అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులను తమ విద్యాభ్యాసం గురించి అదేవిధంగా వసతులు సమస్యలను అడిగి తెలుసుకుని కష్టపడి బాగా చదువుకుని మంచి ప్రతిభ కనబరచి కళాశాలకు మంచిపేరు తీసుకురావాలని అదేవిధంగా ఏవైనా సమస్యలు వసతులు తమ దృష్టికి తీసుకు రావాలని విద్యార్థులకు కదిరిబాబురావు సూచించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు మరింత ఉన్నతమైన విద్యను విద్యార్థులకు అందించాలని కళాశాలకు రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చేలా విద్యార్థులను మంచి ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని ఉపాధ్యా యులకు సూచించి పాఠశాల ప్లస్ కళాశాలను స్వంతఖర్చుతో అభివృద్ధి చేస్తానని తెలిపి అవసర మైన వసతులు గురించి కదిరిబాబురావు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కదిరి బాబురావు, అధ్యాపక సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థులు ఉన్నారు.

# స్క్రబ్ టైఫస్ వ్యాధితో మహిళ మృతి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రుద్రవరంలో వాటర్ ట్యాంక్ సమీపంలో నివాసముంటున్న కోయ నాగేంద్రమ్మ అనే ఒకటో వార్డు టిడిపి మహిళా సభ్యురాలు (55)స్క్రబ్ టైఫస్ వ్యాధితో గుంటూరు జనరల్ ప్రభుత్వ హాస్పిటల్‌లో మంగళవారం ఉదయం మరణించారు. స్క్రబ్ టైఫస్ వ్యాధితో మండలంలో నమోదైనటువంటి మొదటి కేసు ఇది. జిల్లాలో ఇది రెండో కేసుగా భావిస్తున్నారు. మృతురాలుకు భర్త, ఇద్దరు అబ్బాయిలు కలరు. నాగేంద్రమ్మ మృతి రుద్రవరం గ్రామం దుఃఖ సాగరంలో మునిగిపోయారు. గ్రామంలో ఈ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ జె.నాగరాజు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ నాగరాజు మాట్లాడుతూ తీవ్రమైనటువంటి జ్వరం, తలపోటు, శరీరంపై పురుగు కుట్టిన లక్షణాలతో ఉన్నప్పుడు వెంటనే స్థానికంగా ఉన్నటువంటి వైద్య సిబ్బందికి సమాచారం అందించాలని, అందుకు సంబంధించినటువంటి రక్త పరీక్షలు వైద్య సహాయం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నట్లు తెలియజేశారు. గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో మృతి చెందిన నాగేంద్రమ్మ మృతదేహాన్ని మంగళవారం సాయంత్రం వారి కుటుంబీకులు రుద్రవరం గ్రామానికి తరలించారు. రుద్రవరం గ్రామంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో సిహెచ్ఓ మాధవరావు, ఎంఎల్ హెచ్‌పి బి.ఆదిత్య, పంచాయతీ కార్యదర్శి ఎం.మమత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నియోజకవర్గానికి రూ.10.26 కోట్లు పంచాయతీరాజ్ రోడ్లకు నిధులు మంజూరు

### సీఎంకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు నియోజకవర్గానికి పల్లె పండగ 2.0 కార్యక్రమంలో భాగంగా శాసపి నిధులు కింద పది కోట్ల 26 లక్ష రూపాయలు పంచాయతీరాజ్ రోడ్లకు మంజూరు కావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్‌కుమార్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. సంతనూతలపాడు నుండి మైనంపాడు రహదారికి కోటి 72 లక్షలు, నాగులుప్పలపాడు మండలం హెచ్.నిడమానూరు, అమ్మన బ్రోలు రహదారి నుండి టి.అగ్రహారం వరకు కోటి మూడు లక్షలు, కనపర్తి నుండి యానాది సంఘం రోడ్డు రూ.84 లక్షలు, మద్దిపాడు మండలం మల్లవరం నుండి చిన్న మల్లవరం రహదారికి 76 లక్షలు, చీమకుర్తి మండలం పిడతల పూడి నుండి చిన్న రావిపాడు వరకు వయా ఆర్.సి.పురం, భూసరపల్లి రహదారికి కోటి 83 లక్షలు, నిప్పటిపాడు నుండి ఓబ చెత్త పాలెం రహదారికి రెండు కోట్లు, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు మంజూరు అయినట్టు ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు.

## తలమల్ల, ఉప్పలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది



పొదిలి మేజర్‌న్యూస్: మండలంలోని తలమల్ల, ఉప్పలపాడు రైతు సేవా కేంద్రాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆయా గ్రామాల్లో రైతులు సాగుచేసిన కంది ,మిరప పంటలను క్షుణ్ణంగా పరిశీలించి, రైతులు తీసుకోవాల్సిన తక్షణ జాగ్రత్తలను తెలియజేశారు. ఉద్యానవన అధికారిని ధనలక్ష్మి ఉద్యాన శాఖ పరిధిలో ఉన్న అన్ని పథకాలను రైతులకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ఆయా గ్రామాల వారు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలి

### 16వ వార్డు అధ్యక్షురాలు వరలక్ష్మి



పొదిలి, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని నగర పంచాయతీ 16వ వార్డు అధ్యక్షురాలు ఉడుముల వరలక్ష్మమ్మ అన్నారు. స్థానిక 16వ వార్డులో ఇంటింటికి వార్డు సభ్యులందరితో వెళ్లి 1101మంది నుండి సంతకాలు సేకరించారు. అనంతరం సేకరించిన సంతకాలను రాష్ట్ర పంచాయతీ రాజ్ వింగ్ సెక్రటరీ సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు.

## కరేడులో ‘పొలం పిలుస్తుంది’




ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పరిధిలోని రైతు సేవ కేం ద్రంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరి గింది. ఈకార్యక్రమంలో భాగంగా వరి నాట్లు జరుగుతు న్న పంట పొలాలను మండల వ్యవసాయాధికారి డివి జయకుమార్ పరిశీలించారు. పంట నాటిన తొలినాళ్ళలో జింక్ లోపం కనిపిస్తుంది కనుక చిలేటేడ్ జింక్ ఎకరాకు అర కేజీ చొప్పున పైపాటుగా పిచికారీ చేయాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషోర్, మాసూద్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతులకు ఉచితంగా గోనె సంచులు: కలెక్టర్

కర్లపాలెం, మేజర్‌న్యూస్: రైతు సేవ కేంద్రాలలో ధాన్యం విక్రయించే వారికి గోనె సంచులు ఉచితంగా ఇస్తాం, రైతులే సంచులు తెచ్చుకుంటే డబ్బులు ఇస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, స్పష్టం చేశారు. కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామం, యేట్రవారిపాలెం గ్రామం, సమ్మెటవారిపాలెం గ్రామాలలో కలెక్టర్ మంగళ వారం విస్తృతంగా పర్యటించారు. వివాదాస్పదమైన ప్రభుత్వ భూమిని పరిశీలించారు. కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్ లలో కలియతిరిగారు. వ్యాపారాలు బాగానే సాగుతున్నాయా అంటూ చిరు వ్యాపారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చేపలు ఎక్కడ పట్టుకుంటారు, విక్రయించడంలో ఇబ్బందులు, సమస్యలు, ఎంత ఆదాయం వస్తుందంటూ ఆరా తీశారు. ఇప్పటికీ ఖాళీగా ఉన్న దుకాణాలను ఆసక్తిగా ఉండే అర్హులైన వారికి కేటాయించాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయం, రైతు సేవ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం పంట సాగు చేసిన రైతులు ఎట్టి పరిస్థితుల్లో నష్టపోరాదనే ఉద్దేశంతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. మీరు పండించిన వారి పంట కోత ముగియగానే ఎక్కడ విక్రయిస్తారు. ఎంత





డబ్బులు వస్తాయని రైతులతో మాట్లాడారు. బయట మార్కెట్లో ఉన్న ధరపై ఆరా తీశారు. అంతకంటే ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, రైతు సేవ కేంద్రాలకు వచ్చి మీ ధాన్యాన్ని అమ్ముకోవచ్చని రైతులకు సూచించారు. మీ ధాన్యం ఆరబెట్టుకోవడానికి టార్పాలిన్ పట్టలను ప్రభుత్వమే ఇస్తుందన్నారు. ఇక్కడ మీ ధాన్యం తెచ్చుకోవడానికి గోనె సంచులు ఉచితంగా ఇస్తామన్నారు. గోనె సంచులు మీరే తెచ్చుకుంటే అందుకు డబ్బులు ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. రైతు సేవ కేంద్రాల వద్ద వాహనాలు అందుబాటులో ఉన్నాయని, రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఆర్ ఎస్ కె లో సిద్ధంగా ఉన్న 1,233 గోనె సంచులను ఆయన పరిశీలించారు. రైతులకు వాటిని చూపించి, మీకోసమే సిద్ధంగా ఉన్నాయని వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకుని మేలు పొందాలని కోరారు. ఆయన వెంట ఆర్డీఓ పి.గ్లోరియా, పౌరసరఫరాల సంస్థ డిఎం శ్రీలక్ష్మి, మండల తహసిల్దార్ షాకీర్ పాషా, తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే వేగేశన ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ - సీపీఏపీ (పీ-4) కార్యాలయంలో మంగళవారం మండలం, పట్టణం లోని తాసిల్దార్, పట్టణ మున్సిపల అధికారులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల పట్టణంలో ఉన్న వివేక సమస్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## సీఎం సహాయ నిధి 7.75 లక్షలు మంజూరు: ఎమ్మెల్యే

చీరాల మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పందిళ్లపల్లి, ఉజిలీపేట గ్రామాల ప్రజలకు వైద్యసదుపాయాలు ఏర్పాటు చేయ దానికి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సూచన మేర కు సీఎం సహాయ నిధి నుండి మొత్తం 7.75 లక్షలు మంజూరు చేయబడ్డాయి. పందిళ్లపల్లి గ్రామంలో గౌరబత్తుని ఆంజనేయులువైద్యసదుపాయానికి 1.75 లక్షలు, ఉజిలీపేటలో కట్టా మాధవివైద్యసదుపాయానికి 6.00 లక్షలు కేటాయించారు. బాధిత కుటుంబసభ్యులు సీఎం నారా చంద్రబాబు నాయుడుకీ మరియు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## కేంద్ర క్రీడా శాఖ మంత్రిని కలిసిన ఎంపి

బాపట్ల, మేజర్‌న్యూస్: కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రి డా. మన్‌సుఖ్ మాండవియాను కలిసి నెహ్రూ యువ కేంద్రం సంఘటన్ (NYKS) కార్యకలాపాల విస్తరణకు లోక్ సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ వినతి.బాపట్ల పార్లమెంటరీ నియోజకవర్గంలో నెహ్రూ యువ కేంద్రం సంఘటన్ (NYKS) ఆధ్వర్యంలో జరుగుతున్న నెహ్రూ యూత్ కార్ప్స్ (Nehru Youth Corps) పథకం కింద కార్యకలాపాలను మరింత బలోపేతం చేసి, విస్తరించాలని కోరుతూ లోక్ సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మంగళవారం ఢిల్లీలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డా. మన్‌సుఖ్ మాండవియాను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. బాపట్ల నెహ్రూ యువ కేంద్రానికి తగినంత మానవ వనరులు, లాజిస్టికల్ మద్దతును అందించి, దాని కార్యకలాపాలను బలోపేతం చేయాలని కోరారు. పార్లమెంట్ పరిధిలో నెహ్రూ యూత్ కార్ప్స్ పథకం కింద యూత్ క్లబ్‌లు యువ వాలంటీర్ల సంఖ్యను పెంచాలని కోరారు. NYKS ద్వారా జిల్లా స్థాయి,



మండల స్థాయిలో యువ నాయకత్వం, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. విద్య, ఫిట్‌నెస్, డ్రగ్స్ వ్యసన నిర్మూలన అవగాహన, డిజిటల్ అక్షరాస్యత కమ్యూనిటీ సేవపై దృష్టి సారించే ప్రత్యేక అవుట్‌రీచ్ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తన అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలించి, ఈ కార్యక్రమాలను త్వరగా అమలు చేయడానికి అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని ఆయన కేంద్ర మంత్రి డా. మన్‌సుఖ్ మాండవియాను కోరారు.



## ఎమ్మెల్యే బిఎన్‌ను కలిసిన ఏపి ప్రత్యేక పోలీస్ బెటాలియన్ బృందం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ కార్యాలయంలో మంగళవారం న మద్దిపాడు మండలం నందుగల ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక పోలీస్ ఏడవ బెటాలియన్ బృందం ఎమ్మెల్యే విజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. బెటాలియన్ క్యాంపు కార్యాలయం నందు నీటి సదుపాయం కల్పించాలని వారు ఎమ్మెల్యే విజయ్ కుమార్‌ను కోరారు. తక్షణమే అధికారులతో మాట్లాడి నీటి సౌకర్యం కల్పించేలా చర్యలు గైకొంటానని ఎమ్మెల్యే విజయ్ కుమార్ పేర్కొన్నారు.

# గ్రామ సచివాలయంలో రుసుము చెల్లిస్తే చాలు

**సూర్య ప్రతినిధి బాపట్ల**



నిషేధిత భూముల జాబితా నుంచి భూమిని తొలగించాలంటే గ్రామ, వార్డు సచివాలయంలో రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, మంగళ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సదరు భూముల సమస్యలకు రెవెన్యూ కార్యాలయంలో ఎవరిని సంప్రదించాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నిషేధిత భూముల జాబితా నుండి తొలగించడానికి, వెబ్ ల్యాండ్ లో తప్పులు, పొరపాట్లు సవరించడానికి, ఐ జి ఆర్ ఎస్ పోర్టల్ లో పేర్లు తొలగించడానికి, రెవెన్యూ రికార్డుల్లో భూమి స్వభావాన్ని మార్పు చేయడానికి, భూమి సబ్ డివిజన్ చేయాల్సి ఉంటే నేరుగా సచివాలయానికి వెళ్లి ప్రభుత్వం నిర్ణయించిన నామమాత్రపు రుసుము రూ.50 నుంచి రూ.150లు చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఎఫ్ లైన్ పిటీషన్(భూమి కొలతలు)కు భూమి కొనుగోలు, పేరు మార్పునకు నేరుగా సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇదే పద్ధతిలో సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే నేరుగా కలెక్టర్ దగ్గరకు అవి వస్తాయన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలన్నారు. కేవలం ఆన్ లైన్ దరఖాస్తు, నామమాత్రపు రుసుము ద్వారానే భూమి సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు.

# కొమరోలును సందర్శించిన ఎస్ఎస్‌టిఆర్ డైరెక్టర్

కొమరోలు, మేజర్‌న్యూస్: నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ (కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్) విజయ్ కుమార్ రెడ్డి మంగళవారం స్థానిక బెస్తవారిపేట, కొమరోలు రేంజ్ ఆఫీసర్ సత్యనారాయణ రెడ్డితో కలిసి కొమరోలును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేట్ ద్వారా పులుగులను, వన్యప్రాణులను లెక్కింపు కార్యక్రమం ప్రస్తుతం జరుగుతుందని తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత బేస్తవారిపేట, కొమరోలు రేంజిలు అందులో భాగంగా ఉండటం కారణంగా నేడు కొమరోలు రేంజ్ సందర్శనకై తాను రావడం జరిగిందని తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ కార్యక్రమం ఓవైపు నిర్వహిస్తూ, మరోవైపు వన్యప్రాణుల సంరక్షణ అడవుల సంరక్షణ బేస్ క్యాంపులో నిర్వహణ వీటన్నిటిని కూడా పర్యవేక్షిస్తూ, సిబ్బందికి సంబంధిత కార్యక్రమా అమలు తీరుపై వాటి ఉద్దేశాన్ని తెలియజేస్తూ, చేపట్టాల్సిన



పనులను వివరిస్తూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అలాగే చట్ట విరుద్ధంగా అటవీ సంపదను ఎర్రచందనం, వెదురు ఇలా ఏదైనా అటవీ సంపదను అనుమతి లేకుండా అక్రమ రవాణాపై కూడా దృష్టి ఉంచి తగు చర్యలు కూడా చేపడు తున్నామని ఆయన తెలియజేశారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లు, వన సంరక్షణ సమితి సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాపోటీల్లో కదిరి బాబురావు కళాశాల విద్యార్థుల ప్రతిభ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఇటీవల ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో తిరుపతి శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల ఆవరణలో జరిగిన 2025-26 సంవత్సరం అంతర కళాశాలల క్రీడా, సాంస్కృతిక, లిటరేచర్ పోటీల్లో కదిరిబాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు2 అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజేతలుగా రాణించారు. కళాశాలకు చెందిన కె.యమున 100 మీటర్లు, 200మీటర్ల పరుగుపందెంలో విజేతగా ప్రథమస్థానంలో నిలిచారు. అదేవిధంగా కల్చరల్, లిటరేచర్ పోటీల్లో విద్యార్థులు జి.శ్రీతనుష్, సాయిల క్ష్మీరావు, డి.సుజయ్ జాన్, కె.సాయిసౌమ్య, బి.కావ్య, సిహెచ్ మంజరి విజేతలుగా నిలిచి బహుమతులు



అందుకున్నారు. అంతర కళాశాల పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాణించి కదిరి బాబురావు కళాశాలకు మంచిపేరు తీసుకువచ్చిన క్రీడాకారులకు కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, అభినందనలు తెలిపారు.

# విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేత

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మంగళవారం మండలం లోని డిజిపేట,అంబవరం హైస్కూల్లో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు యుటిఎఫ్ అధ్వర్యంలో దాతల సహకారంతో ముద్రించిన స్టడీమెటీరియల్ యుటిఎఫ్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థులు సులభతరంగా పరీక్షలు రాయడానికి స్టడీమెటీరియల్ దోహదపడుతుందని అదేవిధంగా విద్యార్థులను ఉన్నతస్థాయిలో రాణించడానికి విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్)నిరంతరం పనిచేస్తున్నట్లు యుటిఎఫ్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యస్.యం.షరీఫ్,పి.యం.రసూల్,యుటిఎఫ్ నాయకులు ఎన్.వెంకటరామయ్య, జె.వెంకటరావు, జి.వేమనారాయణ, లక్ష్మీనారాయణ, కొండయ్య, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మాతృ మరణాలను అరికట్టాలి

## వైద్యాధికారులకు కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జన్మనిస్తూ ఏ తల్లీ మరణించరాదని, గర్భవతి సమయంలో అందించ వలసిన అన్ని రకాల వైద్య సేవలు, చికిత్సలు, పరీక్షలు వైద్యాధికారులు సకాలంలో అందించి మాతృ మరణాలను అరికట్టాలని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్‌చాంబర్లో జిల్లాకలెక్టర్ రాజాబాబు అధ్యక్షతన మాతృ మరణాలపై ఎండిఆర్ (మెటర్నల్ డెత్ రివ్యూ) కమిటీ సమావేశం నిర్వహించి జిల్లాలో ఈ సంవత్సరం గత ఆరు నెలల కాలంలో జరిగిన మాతృ మరణాలపై సమీక్షించారు. ఆరు నెలల కాలంలో ముగ్గురు గర్భవతులు మృతి చెందినట్లు అధికారులు వివరించగా, ఆ ముగ్గురు గర్భవతుల మృతికి గల కారణాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ వైద్యాధికారుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిఐఓ డా. కమలశ్రీ, రిమ్స్ గైనకాలజీ హెడ్ డాక్టర్ సంధ్యా రాణి, మత్తు మందు విభాగము హెడ్ డా. జయ సుందరం, జిల్లా ఎన్టిఆర్ వైద్య సేవల కోఆర్డినేటర్ డా. హేమంత్, పలువురు వైద్యాధికారులు, ప్రయివేటు ఆసుపత్రుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# దర్శికి నిధుల వరద

## నియోజకవర్గంలోని రోడ్లకు రూ.10.17 కోట్లు

### ఫలించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీకృషి



దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్లు లక్ష్మీ కృషి ఫలించి నియోజకవర్గంలో రోడ్లకు నిధుల వరద వచ్చింది. పల్లె పండుగ 2.0 కార్యక్రమం లో భాగంగా దర్శి నియోజకవర్గానికి పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి నిధుల కింద దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ కృషి వలన నియోజక వర్గం నందు 10.17 కోట్ల రూపాయలతో 20.92 కి. మి మేర పంచాయతీ రాజ్ రోడ్లు మంజూరు చేయబడినవి. మారెళ్ల టు బట్లపల్లి వయా నూజిళ్లపల్లి రోడ్డు కు 4.14కోట్లు, పెద్ద ఉల్లగల్లు టు సింగన్న పాలెం రోడ్డు కు 4.05 కోట్లు. దొనకొండ టు గజ్జలకొండ వయా ఇండ్లచెరువు రోడ్డు 1.98కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. రోడ్డులు కు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజుపాలెం పంచాయతీకి చెందిన అట్లూరి వెంకటసుబ్బమ్మ, బోయమడుగుల పంచాయతీకి చెందిన యెనుమల లక్ష్మీనారాయణమ్మలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి లబ్ధిదారులకు మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిఒక్కరు ఆరోగ్యవంతంగా ఉండాలని చికిత్సల ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆర్థిక సహకారాన్ని అందిస్తున్నట్లు అన్నారు. అదేవిధంగా కనిగిరి నియోజకవర్గ పరిధిలో అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నట్లు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు ప్రజాసంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తున్నట్లు ప్రతిఒక్కరు ఆరోగ్యవంతంగా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, క్లస్టర్ ఇంచార్జి కోనంగి వెంకటకొండయ్య, ఏ.రామకృష్ణంరాజు, డి.మాలకొండయ్య, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



పంగులూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు మేకల సీతారామరెడ్డి తెలిపారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా కృష్ణా జిల్లాకు చెందిన ఎంవీఎస్ఎస్ ప్రసాద్, కార్యదర్శిగా కరిచేటి హనుమంతరావు ఎన్నికయ్యారు. రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో ఈనెల 7వ తేదీన జరిగింది. ఎన్నికల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా మైనంపాడు గ్రామానికి చెందిన కే హనుమంతరావు రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఆయన చెప్పారు. ఇప్పటివరకు హనుమంతరావు జిల్లా ఖోఖో అసోసియేషన్ కోశాధికారిగా పని చేశారు. కోశాధికారిగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన సాధు శ్రీనివాసరావు ఎన్నికయ్యారు అన్నారు. రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికైన హనుమంతరావుకు అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ బాచిన చెంచు గరటయ్య, మేకల సీతారామి రెడ్డి అభినందనలు తెలిపారు.

# కోటపాడులోని బెల్టు దుకాణాల్లో ఎక్సైజ్ పోలీసుల తనిఖీలు



పంగులూరు, మేజర్‌న్యూస్: పంగులూరు మండలంలోని కోటపాడు గ్రామంలో గల నాలుగు బెల్ట్‌షాపులలో ఎలాంటి మద్యం సీసాలు దొరకలేదని అద్దంకి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ ఏ. భవాని తెలిపారు. కోటపాడు గ్రామంలో సోమ వారం రాత్రి ఆ గ్రామ దళిత మహిళలు నాలుగు బెల్ట్ షాపుల్లో మద్యం సీసాలు ఉన్నాయని, వెళ్లి అక్కడ ఉన్న మద్యం సీసాలను, ఖాళీ సీసాలను బయటకు తీసుకువచ్చి దగ్ధం చేశారు. ఈ నేపథ్యం లో మంగళవారం అద్దంకి ఎక్సైజ్ ఎస్సై విష్ణువర్ధన్ రెడ్డి నాయకత్వంలో ఎక్సైజ్ పోలీసులు గ్రామంలోని నాలుగు బెల్ట్‌షాపులను పరిశీలించారు. గ్రామంలోని బత్తుల కొండలు, ఇరగని గోవిందమ్మ, గ్రంధి రామారావు, గ్రంధి మహాలక్ష్మి ఇళ్లను తనిఖీ చేయగా ఎలాంటి మద్యం సీసాలు లభించలేదని ఆమె చెప్పింది. గ్రంధి రామారావు, గ్రంధి మహాలక్ష్మి లు అనధికార మద్యం సీసాలు కలిగి ఉన్నారని గతంలో కేసులు కూడా నమోదు చేయడం జరిగిందని ఆమె తెలిపింది. ఇప్పటికైనా అక్రమ మద్యం అమ్మకాలు జరపరాదని, హెచ్చరించారు. సమాచారం తెలిసినవారు 9440902497కు తెలియజేయాలని ఆమె కోరింది.

# విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

## జేడి పరివర్తన భవన్‌ను సందర్శించిన డిఆర్వో ఓబులేసు

### విద్యార్థులతో కలిసి భోజనం



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు జేడి పరివర్తన భవనంలోని ప్రభుత్వ సాంఘిక కళాశాల బాలికల వసతి గృహం 2, 3లను మంగళ వారం జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా వంట గదిని, తాగునీటి వసతులను, మరుగుదొడ్లను, పరిశీలించారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా....? లేదా...? ప్రతి నెలా వైద్యులు వస్తున్నారా..? లేదా...? వారి ఆరోగ్య పరిస్థితులు, కల్పిస్తున్న వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మాకు వసతులు బాగున్నాయని, ప్రతినెలా వైద్యులు వచ్చి పరీక్షలు చేసి వెళతారని డిఆర్ఓకు చెప్పడం జరిగింది. జిల్లా రెవెన్యూ అధికారి విద్యార్థులతో కలసి భోజనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ రోజు బాలికల వసతి గృహం పరిశీలించడం జరిగిందన్నారు. వసతులు, భోజనం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మీనాయక్ హాస్టల్ వార్డెన్లు శిరీష, శ్రీలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిట్టుబాటు ధర కల్పించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

## మార్కాపురం సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులు నష్టపోకుండా అన్ని ఏర్పాట్లు చేసిందని మార్కాపురం సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన త్రిపురాంతకం రైతు భరోసా కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కోతకు వచ్చిన సందర్భంగాధాన్యం కొనుగోలు కేంద్రాలు మండలంలో ఏడు కేంద్రాలను ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరిగి రైతులకు నష్టం జరుగుతుందని విలేకరుల ప్రశ్నించగా ఈ విషయంలో ఎక్కడ అలాంటి అక్రమాలు జరగకుండా చూస్తామని అందుబాటులో మండల రెవెన్యూ తాసిల్దారు మండల వ్యవసాయ శాఖ అధికారులు ఉద్యోగులు ఉంటారని ఏదైనా సమస్య వస్తే వెంటనే తమకు తెలియజేయవచ్చని సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం 17శాతం ఉన్న వరి ధాన్యానికి ప్రభుత్వం నిర్ణయించిన ధర క్వింటాల్కు 2397 రూపాయలు ధర చెల్లిస్తారని. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతులకు వారి ఖాతాల్లో డబ్బు జమ చేయబడుతుందని ఆయన అన్నారు. ఎక్కువ శాతం ఉంటే రైతులకే నష్టమని అందుకు 17 శాతం కంటే ఎక్కువ ఉన్నచో ఒక్కొక్క శాతానికి క్వింటాల్ బస్తాకు ఒక కిలో తేమశాతం కింద రైతుల నుండి ధాన్యం తీసుకుంటారని అందుకోసం రైతులు కోసిన వరి పంట జరిగిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు రైతులే వచ్చి గోతాలు తీసుకుని వెళ్లి తిరిగి కేంద్రాలకు ధాన్యాన్ని చేర్చి తూకం వేసుకోవచ్చని ఆయన సూచించారు. అధిక శాతం ఉంటే ధాన్యాన్ని బాగా ఆరబెట్టుకుని తేమ శాతం తగ్గిన తర్వాత కేంద్రాలను తరలించి విక్రయించుకోవచ్చునని ఆయన అన్నారు. త్రిపురాంతకం మండలంలో ధూపాడు. వెల్లంపల్లి విశ్వనాధపురం త్రిపురాంతకం మేడపి ఎండూరు వారి పాలెం పాత అన్నసముద్రం రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని వీటిలో రైతు సహకార పరపతి సంఘాల ద్వారా రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తారని రైతులు ధాన్యాన్ని విక్రయం చేటప్పుడు విధిగా బ్యాంకు ఎకౌంట్ ఖాతా నెంబర్ ఆధార్ కార్డు రైతు పట్టా దారు పాస్ పుస్తకం జిరాక్సులు విధిగా తెచ్చుకోవాలని ఆయన అన్నారు. కౌలు రైతులకు కూడా ఈ అవకాశం వర్తిస్తుందని ఆయన అన్నారు కౌలు రైతు భూ యజమానికి కౌలు చెల్లిస్తాదని కౌలు రైతు విత్తనాలు ఎరువులు క్రిమిసంహారక మందులు అన్ని కొనుగోలు చేసి పంటసాగు చేసి నష్టపోకుండా కౌలు రైతుకే డబ్బు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని సబ్ కలెక్టర్ శివరాం రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో సొసైటీ రిజిస్టర్ బాలయ్య, స్థానిక తహసిల్దార్ కృష్ణమోహన్, వ్యవసాయశాఖ అధికారి సంగమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## రాష్ట్రపతి అవార్డు గ్రహీత పొదిలి రాజశేఖర్‌బాబుకు సన్మానం

దర్శి, మేజర్‌న్యూస్: వాటర్ షెడ్‌లో నీటి కుంటలతో భూగర్భ జలాలను పెంచి ఎండిపోతున్న పంటలను కాపాడి అన్నదాతల మనసులో పొదిలి రాజశేఖర్ బాబు నిలిచిపోయారని దర్శి లైన్స్ క్లబ్ సభ్యులు అన్నారు. జల ఊహ్యాంతో బీడు భూములకు నీళ్లు అందించాడని, చక్రంలో సేమ్ చెప్పుకుంటలో చెక్ డ్యాములు, సేద్యపు కుంటలు, కాలువ గట్ల నిర్మాణంతో లక్షలాది రైతుల కష్టాలను తీర్చాడని వాటర్ షెడ్ కమిటీలతో సంపదను పెంచి దక్షిణాది జల యోధుడిగా పేరు తెచ్చుకున్నాడు అన్నారు. ప్రతిత్తాత్మకమైన జల శక్తి అవార్డును ఇటీవల ఆయన అందుకున్నారు. దర్శి లోని శ్రీ పొట్టి శ్రీరాములు కాలేజీకి వచ్చిన రాజశేఖర్ బాబును లయన్స్ క్లబ్ ఆఫ్ దర్శి టౌన్, లైన్స్ క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ సభ్యుల ఆధ్వర్యంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత పొదిలి రాజశేఖర్ బాబును ఘనంగా సన్మానించారు.

## జనుముతో బహుళ ప్రయోజనాలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: లాభ దాయకమైన, ఖర్చు తక్కువైన పంటలను, బహుల ప్రయోజనకరమైన పంటలను ఎంపిక చేసుకొని, సాగుచేసి, రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాద రావు తెలిపారు. శివరాంపురం, మల్కాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది. కార్యక్రమంలో భాగంగా జనుముతో బహుళప్రయోజనాలు, జనుము కాయలు, పూత, ఆకులయందు మంచి పోషకాలున్నందున మేకలు, గొర్రెలు, బర్రెలకు మేతగా అన్నికాలాల్లో వినియోగి ంచవచ్చని, ఏఓ తెలిపారు. మార్కెట్లో ఎప్పుడూ నుంచి డిమాండ్ ఉంటుందని తెలిపారు. జనుపనార 1 క్వింటాలు రూ.80వేలు, సాగు, ఖర్చులు కేవలము రూ.10 వేలు మత్రమే అన్నింటికి కలిపి అవుతాయని ఆయన తెలిపారు.


## ప్రతి ట్యాంక్‌కు 15రోజులకొకసారి క్లోరినేషన్ చేయించాలి




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 15 రోజులు ఒకసారి క్లోరినేషన్ తప్పనిసరిగా చేయించాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జాన్ పాన్ రాజ్ పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని ఎడ్లూరుపాడు జరుగుమల్లి గ్రామాలలో జల సురక్ష మాసం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ట్యాంకు పరిధిలో ఉన్న పిచ్చి చెట్లు మొక్కలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ప్రజలకు స్వచ్ఛమైన నీళు అందించే విషయంపై ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రీకారం చుట్టిందన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకుడు డి. సుబ్బారెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ నల్లమోతు వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## ఎరువులను వాడుకుని అధిక దిగుబడి సాధించుకోవచ్చు: ఏడిఓ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రైతులు వ్యవసాయం సాగు చేసేటప్పుడు పాయిల్ హెల్త్ కార్డులో ఇట్టించినటువంటి ఎరువులను వాడుకొని ఎక్కువ దిగుబడును సాధించుకోవచ్చని సింగరాయకొండ వ్యవసాయ శాఖ అధికారి నిర్మల కుమారి పేర్కొన్నారు. అదేవిధంగా వరి నాట్లు నాలుగు వివరాలను త్వించి నాటుకోవాలని, శనగ పంటలో పురుగులు యాజమాన్యం గురించి వివరించడం జరిగిందన్నారు ఆకు ముడత, కాండం పురుగు నివారణ కొరకు తీసుకోవలసిన 200 ఎమ్మెల్యే థియేటర్‌కి వాడుకోవాలని తెలియపరిచారు.




# కాల్ మనీ కేసుపై డిఎస్పీ విచారణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పది రూపాయల వడ్డీ ఒక నెల కట్టలేదని దళిత యువతిని స్తంభానికి కట్టివేసి కొట్టిన అమానుష ఘటనపై బాధితులను, సాక్షులను ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు మంగళవారం విచారించారు. ఒంగోలు నెహ్రూ కాలనీలో నివసించే దార్ల మాధురి అను ఎస్సీ వితంతు మహిళ తన ఇద్దరు పిల్లలతో కలిసి నివాసం ఉంటున్నది. ఇండ్లలో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మాధురి ఐదు నెలల క్రితం అదే కాలనీలోని బీసీ కులస్తురాలైన సురేఖ వద్ద 20 వేల రూపాయలు అప్పు తీసుకుంది. వడ్డీ నూటికి 10 రూపాయలు. నవంబర్ నెల వడ్డీ కట్టలేదని సురేఖ, ఆమె అక్క శాంతిలు మాధురి ఇంటికి వచ్చి, ఆమెను కులం పేరుతో తిట్టి అవమానించి, ఆమె చెవి కమ్మలు బలవంతంగా తీసుకున్నారు. జుట్టు పట్టుకుని బయటకు ఈడ్చుకుంటూ తీసుకొచ్చి, స్థంభానికి కట్టేసి బహిరంగంగా కొట్టి అవమానించారు. అడ్డుపడిన వారిని కూడా తిట్టి, అవమానించారు. బెదిరించారు. ప్రామిసరీ నోటు మీద సంతకం తీసుకొని వెళ్ళిపోయారని బాధితురాలు మాధురి డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావుకు తెలిపింది. ఇరుగుపొరుగు వారిని, సంఘటన చూసిన సాక్షులను డీఎస్పీ విచారించారు. అనంతరం నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన ఒంగోలులోనే దళితులకు రక్షణ లేదు అనేందుకు దార్ల మాధురిపై జరిగిన దాడే నిదర్శనమన్నారు. కాల్ మనీ దౌర్జన్యాలపై పోలీసు దృష్టి సారించి, కట్టడి చేసిందన్నారు. మళ్ళీ ఇన్నాళ్లకు కాల్ మనీ కాల నాగు సామాన్యులపై బుసలు కొడుతుందన్నారు. దార్ల మాధురి పై దాడి చేసిన మహిళలను వెంటనే అరెస్టు చేయాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి ఉన్నారు.



# ఉత్పత్తి రంగాల వైపు బ్యాంకర్లు దృష్టి సారించాలి

**మొదటి పేజీ తరువాయి** మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. పొదుపు మహిళల్లో ఆర్థిక స్వేచ్ఛ సాధించేలా స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు అధిక ప్రోత్సాహం ఇవ్వాలని చెప్పారు. ఆర్థిక అభివృద్ధి ద్వారానే మహిళలు స్వేచ్ఛగా జీవించడం సాధ్యమని కలెక్టర్ అన్నారు. మహిళలు ఆత్మస్థైర్యంతో ఎదిగే అవకాశాలు బ్యాంకర్లు కల్పించాలన్నారు. సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పొదుపు మహిళలకు విధిగా రుణాలిస్తే జీవనోఉపాధులు పెరుగుతాయని సూచించారు. జిల్లాలో ప్రాధాన్యత రంగాలకు రూ.13,792.66 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు రూ.8,315 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. ప్రాధాన్యత లేని రంగాలకు రూ.20.27 కోట్లు రుణాలు లక్ష్యం కాగా ఇప్పటివరకు రూ.23.03 కోట్లు రుణాలు ఇచ్చినట్లు వివరించారు. ప్రాధాన్యత లేని రంగాలలో 113.62 శాతం రుణ పంపిణీ జరిగిందన్నారు. ఇతర రంగాలకు రూ.421.04 కోట్లు లక్ష్యం కాగా, ఇప్పటివరకు రూ.131.70 కోట్లు రుణాలు పంపిణీ చేశామన్నారు. మొత్తంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.15,820 కోట్లు రుణాలు లక్ష్యంకాగా, నేతికి రూ.10,618 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. నేటికీ 67.13 శాతం లక్ష్యాలు సాధించగా, రానున్న మూడు నెలల్లో పురోగతి సాధించాలన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన బాపట్ల జిల్లాలో వ్యవసాయ రంగానికి రూ.12,080 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యం ఉందన్నారు. ప్రస్తుతం రూ.7,416కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. పొదుపు మహిళలు జిల్లాలో అధికంగా ఉన్నందున 32,479 సంఘాలకు రుణం ఇవ్వాలని చెప్పారు. 10,957 సంఘాలకు రుణాలు మంజూరు కాగా, ప్రస్తుతం 3,979 సంఘాలకు మాత్రమే రూ.604.02 కోట్లు మాత్రమే రుణాలు ఇవ్వడం ఏమిటని ఆరా తీశారు. పొదుపు మహిళలకు అధికంగా రుణ సదుపాయం కల్పించాల్సి ఉండగా, ఆశించిన స్థాయిలో రుణాలు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాలలో పొదుపు మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబాలు స్థిరమైన ఉపాధిని పొందుతాయన్నారు. బ్యాంకర్లు మానవతా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. యూనిట్ల స్థాపనకు ప్రోత్సహించాల న్నారు. కౌలు రైతులకు విరివిగా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 8వేల మంది కౌలు రైతులకు సి సి ఆర్ సి కార్డులు ఇవ్వాలని లక్ష్యం కాగా, నేటికి 2,254 కార్డులు జారీపై ఆరా తీశారు. కౌలు రైతులకు రూ.వంద కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యం నిర్దేశించుకుంటే కేవలం రూ.13.62 కోట్లు విడుదల చేయడమేమిటని బ్యాంకర్లను ప్రశ్నించారు. వ్యవసాయ రంగం అధికంగా ఉన్న జిల్లాలో ఇలా ఉండరాదని, కౌలు రైతులకు కార్డులు రుణ సదుపాయం కల్పించాలన్నారు. మత్స్యకారులకు 2,378 కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వాలని లక్ష్యం కాగా, 7,228 కార్డులు ఇచ్చినప్పుడు కౌలు రైతులకు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని నిలదీశారు. ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

ఈ సమావేశంలో ఆర్.బి.ఐ ఎల్డిఓ అభిషేక్, ఎల్ డి ఎం శివకృష్ణ, నాబార్డ్ డీడీఎం రవికుమార్, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ మాధురి, వివిధ జాతీయ బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజలకు సురక్షిత తాగునీరందించాలి

**మొదటి పేజీ తరువాయి** ఉన్నాయని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో సూర్యగర్ పథకంక్రింద సోలార్ విద్యుత్ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ జోసఫ్ కుమార్, ట్రాన్స్ కో ఎస్.ఇ వెంకటేశ్వర రావు, గ్రామీణ నీటిసరఫరాశాఖ ఎస్.ఇ బాల శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ రహదారులకు మహర్దశ

**మొదటి పేజీ తరువాయి** రోడ్డు నిర్మాణం, రూ.4.35 కోట్లతో ఉప్పుమాగులూరు గ్రామం నుండి కొణిదెన గ్రామం వరకు రోడ్డు అభివృద్ధి, రూ.2.91 కోట్లతో బొమ్మనంపాడు నుండి చెరుకుంపాలెం వరకు రోడ్డు నిర్మాణం, రూ.3.25 కోట్లతో కాకానిపాలెం నుండి బొమ్మనంపాడు వరకు రోడ్డు అభివృద్ధి. రూ.1.24 కోట్లతో నాగులపాడు నుండి కొంగపాడు డొంక వరకు రోడ్డు నిర్మాణం జరగనున్నాయి. ఈ రోడ్ల అభివృద్ధి పనుల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో కూడా అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు.

## మంగళగిరిలో శిక్షణ తరగతుల్లో సానికొమ్మ తిరుపతిరెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయం మంగళగిరిలో రెండవరోజు పార్టీ శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న ట్రైనర్ ఎమ్మెల్సీ చిరంజీవి రావు, ఆర్థిక శాఖమంత్రి పయ్యాల కేశవులు, దేవాదాయ ధర్మదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు శిక్షణ తరగతుల్లో హనుమంతునిపాడు మండలటీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య పాల్గొన్నారు.

## పర్మినెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ ఆఫ్ ప్రకాశం మెంబర్‌గా సామంతపూడి సుబ్బారావు నియామకం

ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఒంగోలు నివాసి సామంతపూడి సుబ్బారావు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మేనేజర్ (రిటైర్డ్)గా పని చేసి అందరి ప్రశంసలు పొంది మంచి పేరు తెచ్చుకున్నారు. నవంబర్ 11వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ ఆఫ్ ప్రకాశం మెంబర్‌గా జీవోని విడుదల చేసింది. ఈ సందర్భంగా సామంతపూడి సుబ్బారావుకి స్నేహితులు బంధువులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

# అధికంగా ధాన్యం కొనుగోలు చేసిన వారికి అవార్డు

సూర్య ప్రతినిధి బాపట్ల



ధాన్యం కొనుగోలులు అధికంగా చేసిన వారికి అవార్డులు, ప్రత్యేక సన్మానం చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ధాన్యం కొనుగోలుపై పౌర సరఫరాలశాఖ, పౌరసరఫరాల సంస్థ అధికారులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ డిసెంబర్ నెలలో అధికంగా జరగనుందని కలెక్టర్ చెప్పారు. ధాన్యం పంట కోతకు రాకముందే అధికారులు ఆ గ్రామాలను సందర్శించాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఆర్.ఎస్.కెలలో విక్రయించుకునేలా చైతన్య పరచాలి, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలపై ముందస్తుగా అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏ రైతు సేవ కేంద్రాలలో అధికంగా ధాన్యం కొనుగోలు చేస్తారో సదరు గ్రామ వ్యవసాయ సహాయకునికి, పౌం సరఫరాల ఉపతాహసిల్దార్, మండల తహసిల్దార్‌కు అవార్డు ఇవ్వడంతోపాటు ప్రత్యేకంగా సన్మానం చేస్తామని కలెక్టర్ ప్రకటించారు. భారత గణతంత్ర దినోత్సవం రోజున వారికి అరుదైన సన్మానం లభిస్తుందన్నారు. ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. 9వ తేదీ మంగళవారం నాటికి 4,329 మంది రైతులు తమ ధాన్యాన్ని ఆర్ఎస్ కె లలో విక్రయించారన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు రూ.56 కోట్ల విలువచేసే 23,520 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 10.63 లక్షల గోనె సంచులను రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉంచామన్నారు. రైతులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ అధికారి జమీర్ బాషా, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రావిగుంట పల్లి ఎస్టీ కాలనీకి చెందిన సుమారు 40 కుటుంబాలు దాదాపు సంవత్సరాలుగా నివాసానికి ఇళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామ టిడిపి అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ ఆర్.వాసుదేవరావుకు కాలనీ ప్రజలతో కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీలో ప్రభుత్వానికి చెందిన ఖాళీ భూమి ఉండగా కొంతమంది వ్యక్తులు ఆక్రమించుకొని ఉన్నారనిఆ ఆక్రమణలను విచారణ చేసి తొలగించి అర్హులైన నిరుపేదలకు స్థలాల మంజూరు చేయాలని కంచర్ల శ్రీనివాసులు తహసిల్దారును కోరారు. ప్రభుత్వ భూమి ఉండి ప్రజలు ఇళ్లు లేక బాధపడటం విచారకరం అని వినతిపత్రంలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వాసుదేవరావు మాట్లాడుతూ కాలనీలో ఆక్రమణలపై విచారణ జరిపి అర్హులైన కాలనీవాసులకు తప్పకుండా ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందని అని హామీ ఇచ్చారు.



## 'విద్యుత్ అదాలత్'కు ఏడు వినతులు

దర్శి, మేజర్‌న్యూస్: విద్యుత్ గ్రీవెన్స్‌కు ఏడు వినతి పత్రాలు అందాయని సిజిఆర్ఎఫ్ చైర్మన్ ఎన్.విక్టర్ ఇమ్మానియేల్ తెలిపారు. కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రెస్సల్ ఫోరం విజయవాడ ఆధ్వర్యంలో విద్యుత్ అదాలత్ అవగాహన సదస్సు మంగళవారం సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఎన్.విక్టర్ ఇమ్మాన్యుయేల్, ఫోరం సభ్యులు, సూపరింటెండింగ్ ఇంజనీర్ కట్టా వెంకటేశ్వర్లు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ కె.సుబ్బారావు, దర్శి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమం 01:30 గంటల వరకు జరిగినది. ఈ విద్యుత్ అదాలత్ నందు 7 ఫిర్యాదులు అందయని, అందులో 6 ఫిర్యాదులను ఎన్.విక్టర్ ఇమ్మానుయేల్ పరిష్కరించినారని, అందులో ఒకటి పరిశీలనలో ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమం నందు విద్యుత్ వినియోగదారులు, విద్యుత్ అధికారులు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ ముగింపు జయప్రదం చేయండి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం బుధవారం వేమూరు నియోజకవర్గంలో ముగియనుందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు మంగళవారం తెలిపారు.

## కరెంటు వైరు దొంగల అరెస్టు



కొమరోలు, మేజర్‌న్యూస్: గత మూడు నెలలుగా కరెంటు వైర్లు దొంగలించి తప్పించుకు తిరుగుతున్న దొంగలను అరెస్టు చేసి కోర్టుకు తరలించిన సంఘటన మంగళవారం నాడు చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై జె.నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం ఎన్టీఆర్ జిల్లా, ఏ కోడూరు మండలం, మారేపల్లికి చెందిన శివకోటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గత మూడు నెలల క్రితం కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టగా నంద్యాల జిల్లా, మహానంది మండలం, గాజుల పల్లె పోస్ట్ కొట్టాల గ్రామానికి చెందిన ఎన్ ఇర్మియ, సిహెచ్ ఆంజనేయులు, ఎం.శ్రీనివాసులు అనే ముగ్గురు దొంగలు గతంలో కొండలో వెదురు కర్ర అమ్ముకుంటూ జీవనం సాగిస్తూ చెడు అలవాట్లకు బానిసలై దొంగతనాలకు అలవాటు పడ్డారని, అందులో భాగంగానే మండలంలోని బాలిరెడ్డి పల్లె, చింతల పల్లె, మదవపల్లె, హసనా పురం గ్రామాల సమీపంలో అప్పి ఆటోను ఉపయోగించి కరెంటు వైర్‌ను దొంగిలించి నేరానికి పాల్పడడం జరిగింది. దొంగతనాన్ని ఛేదించే విషయంలో భాగంగా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డిఎస్పి నాగరాజు సూచనల మేరకు సీఐ రామకోటయ్య, ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి, దొంగలను కనిపెట్టి మండల పరిధిలోని నారాయణ పల్లె వద్ద ముగ్గురు నిందితులను మంగళవారం నాడు అరెస్టు చేయడం జరిగింది. ముగ్గురు నిందితులను వారితోపాటు దొంగతనం చేసిన మూడు లక్షల 85 వేల విలువచేసే 15110 మీటర్ల కరెంటు వైర్, 45 కేజీల కాపరు వైరు స్వాధీనం చేసుకొని కోర్టుకు తరలించినట్లు ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖాతాదారులకు మెరుగైన సేవలు




త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ బ్యాంకు నందు అన్నిరకాల సేవలు ఇటీవల కాలం నుండి అందుబాటులో ఉన్నాయని మార్కాటపురం రీజనల్ మేనేజర్ వెంకటటేశ్వర్లు తెలిపారు. త్రిపురాంతకం బ్యాంకు మేనేజర్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్లకార్డ్, బ్యానర్ ద్వారా అవగాహన నిర్వహించారు. బ్యాంకు సిబ్బందితో కలసి మండల కేంద్రంలోని అన్ని దుకాణాల్లో యజమానులతో మాట్లాడి వారికి అవగాహన కల్పించారు. సేవింగ్ డిపాజిట్ కు 3 శాతం వడ్డీ, మహిళా డిపాజిటర్లకు 7 శాతం, సాధారణ డిపాజిటర్లకు 7శాతం వడ్డీరేట్లు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ప్రధాన మంత్రి సూర్యాగర్, హౌసింగ్ లోన్, విద్యా రుణాలు, ఆస్తి తనకా రుణాలు, వాహన రుణాలు, యంఎస్ఎం ఈ రుణాలు సదుపాయం కలదు అన్నారు. రైతులకు పంట రుణ సదుపాయం కలదన్నారు. ట్రాక్టర్, పౌల్ట్రీ, గొర్రెలు, ఆవుల కొనుగోలుకు, వ్యవసాయ పనిముట్ల కొనుగోలుకు రుణాలు అందిస్తాను తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆయన వెంట మార్కాపురం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రీజనలు అధికారి వెంకన్న, దూపాడు, వైపాలెం బ్యాంకుల సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు లబ్ధిదారులకు అందజేత



పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి అమరావతి గ్రౌండ్లోని టిడిపి కార్యాలయంలో మంగళవారం సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం అందజేశారు. మండలంలోని ఇనిమెర్ల గ్రామానికి మంజూరైన వైద్య అత్యవసర అవసరాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను పారదర్శకంగా ప్రజలకు చేర్చడం తమ లక్ష్యమని ఎమ్మెల్యే ఉగ్ర వెల్లడించారు గ్రామానికి చెందిన వెటూరి గోవిందమ్మ రూ.25,500లు, దుగ్గిరెడ్డి మల్లికార్జున రెడ్డి రూ.1,47,000, సిద్దమూర్తి చిన్నక్క రూ.30,500 విలువ కలిగిన చెక్కులను సీఎం సహాయనిది చెక్కులను అందజేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇన్నిమెర్ల గ్రామ కమిటీ అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక అమరావతి గ్రౌండ్‌లో కనిగిరి నియోజకవర్గానికి చెందిన 37 మంది లబ్ధిదారులకు 21,36,476 చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలతో ప్రయివేటు వైద్యశాలల్లో తమ సొంత డబ్బులతో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి సీఎం సహాయనిధి ఎంతో ఆదుకుంటున్నదని అన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ దరఖాస్తు చేసుకున్న వెంటనే సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షులు ఆచ్చాల రవి, సీఎస్‌పురం మండల పార్టీ అధ్యక్షులు బొబ్బూరి రమేష్, ఏ.రామకృష్ణం రాజు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## డ్రైనేజి నిర్మాణం పరిశీలించిన టిడిపి నేత మన్నేపల్లి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలో పామూరు వెళ్లే రహదారి నందు 167బి మైదుకూరు సింగరాయకొండ జాతీయ రహదారికి అనుసంధానంగా డొక్కలవాగు వరకు నిర్మిస్తున్న సీసీరోడ్డుకు ఇరువైపులా నిర్మిస్తున్న డ్రైనేజీ కాలువ నిర్మాణాలను మంగళవారం మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, పలువురు పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ కాలువల నిర్మాణంలో స్థానికులకు రైతులకు ఇబ్బందులు లేకుండా కాలువలు నిర్మించాలని అదేవిధంగా నాణ్యతగా పనులు చేపట్టాలని గుత్తేదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి శ్రీనివాసులు, సంగిశెట్టి ఆదెయ్య, బోయిన మాలకొండయ్య, హరిప్రసాద్ రెడ్డి, ఎస్పీ నాయుడు, సుబ్బయ్య, సుబ్రహ్మణ్యం, పలువురు రైతులు పాల్గొన్నారు.



## కొత్తగా రోడ్ సేఫ్టీ వారియర్స్ టీం ఏర్పాటు

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి డిఎస్పి పి.సాయి ఈశ్వర యశ్వంత్, కనిగిరి సీఐ యు.శ్రీనివాసులు, కనిగిరి ఎస్సై టి.శ్రీరాం ఆధ్వర్యంలో స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్ నియమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా పోలీసులు, ప్రజలకు అనుసంధానంగా క్రొత్తగా రోడ్ సేఫ్టీ వారియర్స్ అనే టీం ఏర్పాటు చేశారు. ఈ టీములో కనిగిరి పోలీసులు, నేషనల్ హైవే సిబ్బంది, వివిధ రకాలుగా సమాజ సేవ చేస్తున్న సోషల్ వర్కర్లు, మొదలగువారి ద్వారా సులువుగా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఈ టీంని ఏర్పాటు చేసినట్లు, కనిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల నేషనల్ హైవే, టౌన్‌లో ఇకపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రాబోయే కాలంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు తీసుకునే చర్యలలో ఇది ఒక కార్యక్రమం అని కనిగిరి డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యస్వంత్ తెలిపారు.



## ఎన్నారై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన

బాపట్ల, మేజర్‌న్యూస్:బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు బాపట్ల టౌన్ సీఐ రాంబాబు , పట్టణం లోని సూర్యలంక రోడ్ లో ఉన్న ఎన్నారై కాలేజీ స్టూడెంట్స్ కు అవేర్నెస్ ప్రోగ్రాం మంగళవారం నిర్వహించారు . ఇందులో భాగంగా బాపట్ల టౌన్ సీఐ రాంబాబు, యాంటీ ర్యాగింగ్ గురించి, ట్రాఫిక్ అవేర్నెస్ గురించి, అవగాహన కల్పించారు

సూర్య
www.suryaa.com


# క్రిప్టో కరెన్సీపై పన్ను విధింపుపై ఎంపి మాగుంట ప్రశ్న



ఒంగోలు, మేజర్‌న్యూస్ : దేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్రిప్టో కరన్సీలు లేక డిజిటల్ కరన్సీల ఫ్లాట్ ఫారంల వినియోగదారుల ద్వారా గత మూడు సంవత్సరాలలో పన్ను వసూలు, పన్ను సక్రమంగా చెల్లించే నమోదుకాని క్రిప్టో కరన్సీ మార్పిడి కేంద్రాలు, నమోదుకాని వాటిపై చర్యలు, పన్ను నమూనాలకై విదేశాల్లో ఆధ్యయనాలు గురించి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఒంగోలు పార్లమెంట్ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్ధిక శాఖ సహాయక మంత్రి పంకజ్ చౌదరీ వివరణ ఇచ్చారు. క్రిప్టో కరన్సీలు లేక డిజిటల్ కరన్సీలు ఫ్లాట్ ఫారంల వినియోగదారుల ద్వారా దేశం మొత్తంలో 2022-23లో రూ.221.27 కోట్లు, 2023-24లో రూ.362.70 కోట్లు 2024-25లో రూ.511.83 కోట్లు వసూలు చేయబడగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరుసగా రూ 0.04 కోట్లు, రూ.0.07 కోట్లు రూ.0.12 కోట్లు వసూలుచేయడం జరిగిందని తలిపారు. దేశంలో మనీ లాండరింగ్ నిరోధక చట్టం క్రింద అక్రమ ధనాన్ని చట్టబద్దం చేయకుండా నివారించడం, ఉగ్రవాదానికి ఆర్ధిక సహాయం అందకుండా నిరోధించుటకు ఆర్ధిక నిఘా విభాగం వారు వాస్తవిక ఆస్తి సేవా దృక్పధాన్ని రిజిస్టర్ చేసిందని తెలిపారు. ఆర్ధిక చట్టం 2022 లో ప్రవేశపెట్టబడిన ఆదాయపు పన్ను సెక్షన్ 1945 ప్రకారం ఒక శాతం పన్ను అన్ని ఆన్ లైన్ చెల్లింపులపై మార్పిడులపై వసూలు చేయబడునని తెలిపారు. సక్రమంగా పన్ను చెల్లించని, నిభందనలను పాటించని నమోదుకాని క్రిప్టో కరన్సీ మార్పిడి కేంద్రాలను గుర్తించడం జరిగిందని, నిభందనలు పాటించని కేసుల క్రింద రూ. 39.8 కోట్లు వెల్లడించని ఆదాయం కేసుల క్రింద రూ. 125.79 కోట్లు గుర్తించడం జరిగిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# 17న రాష్ట్ర శాసనసభ అంచనాల కమిటీ జిల్లా పర్యటన : కలెక్టర్ పి.రాజాబాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర శాసన సభ అంచనాల కమిటీ ఈ నెల 17వ తేదీన జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు నేడొక ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16న మంగళవారం సాయంత్రం 6.00 గంటలకు నెల్లూరు నుండి రోడ్డు మార్గాన బయలుదేరి రాత్రికి ఒంగోలు చేరుకుని ప్రభుత్వ అతిథి గృహంలో రాత్రి బస చేస్తారు. 17వ తేదీ ఉదయం 10-00 గంటలకు ఒంగోలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమావేశమై 2019-20, 2020-21, 2021-22 ఆర్ధిక సంవత్సరాల బడ్జెట్ అంచనాలపై సమీక్షిస్తారు. అనంతరం గుంటూరుకు బయలుదేరి వెళతారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# టెట్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఏపీ టెట్ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో ఆయన ఛాంబర్ లో ఏపీ టెట్ పరీక్షల నిర్వహణపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏపీ టెట్ పరీక్షలు ఈనెల 10వ తేదీ నుండి 21వ తేదీ వరకు నిర్వహించ డానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. ఈనెల 10వ తేదీ నుండి 21వ తేదీ వరకు జిల్లాలో జరిగే టెట్ పరీక్షలకు 810 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని ఆయన చెప్పారు. జిల్లాలో టెట్ పరీక్షలు నిర్వహించడానికి 8 కేంద్రాలను ఏర్పాటు చేశామని పరీక్షలు నిర్వహించడానికి ప్రత్యేక అధికారులను కూడా నియమిం చడం జరిగిందని చెప్పారు. ఈనెల 10 నుండి జరిగే టెట్ పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 3. 30 గంటల నుండి సాయంత్రం5 గంటల వరకు రెండవ సెషన్ పరీక్షలు నిర్వహించ డం జరుగుతుందని ఆయన చెప్పారు. టెట్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థు లు పరీక్షాకేంద్రాల్లోకి గంట ముందుగా చేరుకోవాలని ఆయన చెప్పారు. టెట్ పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లకు అనుమతి లేదని ఈ విషయాన్ని గమ నించాలని ఆయన అభ్యర్థులకు తెలియ జేయాలన్నారు. చెప్పారు. ఏ.పి.టెట్ పరీక్షలకు ఉదయం పూట 510 మంది విద్యార్థులు సాయంత్రము జరిగే పరీక్షలకు 300మంది అభ్యర్థులు హాజరుకాను న్నట్లు ఆయన చెప్పారు. ఈనెల 10వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరిగే ఏపీ టెట్ పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో టెట్ పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. టెట్ పరీక్షలు నిర్వహించే కేంద్రాలలో అంతరా య లేకుండా విద్యుత్ సరఫరాచేయాలని ఆయన విద్యుత్ శాఖ అధికారులకు చెప్పారు. ఈ సమావేశంలో డైట్ ప్రిన్సిపల్ ఎస్. సుబ్బారావు, డిప్యూటీవ్ డి.ఇ.ఓ చంద్రమౌళి, ఏ.డి వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.







# నగరాభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

## అధికారులకు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశం

## నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలన

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: నగరంలోని పలు చోట్ల నూతనంగా చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగరపాలక సంస్థ అధికారులను స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదిత ప్రాంతాలలో మంగళవారం ఆయన పర్యటించారు. ముందుగా నగరంలోని కర్నూల్ రోడ్డు ఫ్లైఓవర్ కింద రూ. 80 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఫ్లైఓవర్ క్రింద బిటి రోడ్డు వల్ల గుంతలు ఏర్పడటం గమనించి సీసీ రోడ్డుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలిని అధికారులను ఆదేశించారు. అనంతరం సౌత్ బైపాస్ క్విస్ కాలేజీ జంక్షన్ నందు మాజీ ప్రధాని వాజపేయి విగ్రహానికి బీజేపీ నాయుకులతో కలిసి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. తరువాత కొప్పోలు ఫ్లైఓవర్ క్రింద రూ.40 లక్షలతో నిర్మించనున్న ఆర్‌ఓబి కల్వర్ట్ పనులను పరిశీలించారు. ఫ్లైఓవర్ వద్ద నుండి కొప్పోలు వరకు రోడ్డుకు రెండు వైపుల సీసీ డ్రైనేజ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ కె వెంకటేశ్వరావు,ఇంజినీర్ ఏసయ్య, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.







# వరుసగా నాలుగోసారి ఏకగ్రీవం

**మొదటి పేజీ తరువాయి** అయినట్లు ఎన్నికల అధికారి, ఎపియన్‌జిజిఓ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు ప్రకటించారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ రామ్‌ప్రసాద్, సహాయ ఎన్నికల అధికారిగా నెల్లూరు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జి.రామకృష్ణ వ్యవహరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏపి ఎన్‌జిజిఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఏ.విద్యాసాగర్ నూతనంగా ఎన్నిక అయిన ప్రకాశం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి రమణ, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎన్‌జిజిఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, పశ్చమ గోదావరి జిల్లా యన్‌జిఓ సంఘ అధ్యక్షులు చోడగిరి శ్రీనివాసరావు, రాష్ట్ర ఎన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.జగదీశ్వరరావు, మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ పి.మాధవి ఒంగోలు పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి మంజేష్, కార్యదర్శి షేక్ మగ్దుమ్ షరీఫ్, మహిళా విభాగం చైర్మెన్ కె.కోటేశ్వరమ్మ, కన్వీనర్ సిహెచ్ శిరీష, వివిధ డిపార్ట్మెంట్స్ అధ్యక్ష కార్యదర్శులు, అన్ని తాలూకా అధ్యక్ష కార్యదర్శలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**జిల్లా నూతన కార్యవర్గం వీరే**

ప్రకాశం అధ్యక్షులు కె. శరత్ బాబు, సహాధ్యక్షులు ఎం. వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా బి. ఏడుకొండలు, తోట శ్రీనివాసు, పి. రామాంజనేయులు, బి. విజయ్ కుమార్, ఆర్. దీపక్ కుమార్‌లు, ఉపాధ్యక్షురాలుగా కె. కోటేశ్వరమ్మ, కార్యదర్శిగా ఆర్.సి.హెచ్. కృష్ణారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా బి. కృష్ణ కిశోర్, సంయుక్త కార్యదర్శులుగా ఎం. శ్రీనివాసరావు (వాసు), డి. వెంకటేశ్వర్లు, డి. మధుసూదన రెడ్డి, కె. రాజేష్ బాబు, వి. హరి బాబు, సంయుక్త కార్యదర్శిగా బి. పద్మ కుమారి, కోశాధికారిగా కె. శివ కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# శ్రీ హరిహరక్షేత్రంలో నేడు శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాష్ట్ర మాజీమంత్రి శిద్దా రాఘవరావు, కుటుంబ సభ్యుల అద్వర్యంలో చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో బుధవారం రాత్రి హరిహర సుత అయ్యప్పస్వామి వారి నగరోత్సవం మహా పడి భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు క్షేత్రం ధర్మకర్తలు ఒక ప్రకటనలో తెలియచేసార. బుధవారం ఉదయం 9 గంటలకు శ్రీ అయ్యప్ప స్వామి వారికి గంగ పూజ, గణపతి పూజ, మండ పారాధన తదుపరి ఋత్వికుల వేద మంత్రాలతో మాజీమంత్రి శిద్దా రాఘవరావు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి వారికి పంచామృత, సుగంధ ద్రవ్యాల అభిషేకాలు, అర్చ నలు మంగళ నీరాజనాలు, ఆశీర్వాదాలు, ప్రసాద వినియోగం అనంతరం సర్వ దీక్షా స్వాములకు భిక్ష ఏర్పాటు కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు శ్రీ హరిహర క్షేత్రం ధర్మకర్తలు ఒక ప్రకటనలో తెలిపారు.

**అయ్యప్పస్వామి నగరోత్సవం**

ప్రతి ఏటా అత్యంత వైభవంగా సర్వ దీక్ష స్వాములు,చిన్నారుల,మహిళలజ్యోతులతో నిర్వహించే శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం బుధవారం రాత్రి 7 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలియచేసారు. శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం



చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రం నుండి ప్రారంభం అయ్యి చీమకుర్తి ప్రధాన రహదారి కుండా మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసం వరకు సాగుతుందని తెలిపారు. నగరోత్సవంలో భజన బృందాల భక్తి పాటలు, మహిళా భక్తుల కోలాటాలు, బాజా బజంత్రీలు, డప్పు విన్యాసాలు, కళాకారుల వేషధారణలు, సర్వ దీక్షస్వాముల అయ్యప్పస్వామి భక్తి పాటలు, విద్యుత్ దీపాలతో నగరోత్సవం భక్తిశ్రద్ధలతో, కన్నుల పండువలా నిర్వహిస్తూన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**మహాపడి భజన, స్వాములకు బిక్ష**

బుధవారం రాత్రి నగరోత్సవం అనంతరం రాత్రి 9 గంటలకు సర్వ దీక్షా స్వాములు, అర్చకులు సుబ్రహ్మణ్యంశర్మ, గోపాల గురుస్వామి ఆధ్వర్యంలో మాజీమంత్రి శిద్దా రాఘవరావు కుటుంబ సభ్యులచే శ్రీ అయ్యప్పస్వామి మహాపడి పూజ నిర్వహిస్తునట్లు తెలిపారు. శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్,శ్రీ అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో సర్వ దీక్షా స్వాములకు అల్పాహారం, తీర్థప్రసాదాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలియచేసారు. ఆదివారం చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో జరిగే శ్రీ అయ్యప్పస్వామి కలశ పూజ, అభిషేకాలు, నగరోత్సవం, మహా పడి పూజ కార్యక్రమంలో సర్వ దీక్షా స్వాములు,భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామి వారి పూజా కార్యక్రమాలలో పాల్గొని అయ్యప్పస్వామి తీర్థప్రసాదాలు స్వీకరించి, దేవ దేవుని ఆశీస్సులతో స్వామి వారి కరుణా కటాక్షాలకు పాత్రులు కాగలరని కోరారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి: సిఐటియు



రేపల్లె, మేజర్‌న్యూస్: అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి వేతనాలు పెంపుదల చేయాలని డిసెంబర్ 12వ జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా తెలియపరుస్తూ మంగళవారం రేపల్లె ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ ఎం. సుచిత్ర కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు కే.ఝాన్సీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంపుదల పట్ల స్పందించకపోవడంతో అంగన్వాడీలు ఆందోళన చేయవలసిన పరిస్థితికి నెట్టబడ్డారు అని అన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26000/-లు ఇవ్వాలి,హెల్పర్ల ప్రమోషన్లకు నిర్ధిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలుచెయ్యాలని అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలుచేయాలని అన్ని యాప్లు కలిపి ఒకయాప్ గా మార్చాలని సెంటర్ నిర్వహణకు 5జి ఫోన్లు ఇవ్వాలి ఎస్ఆర్ఎస్ రద్దు చేయాలని కోరారు.గ్రాట్యూటీ అమలుకు గైడ్ లేన్స్ రూపొందించి వేతనంతో కూడిన మెడికల్ లీవ్ పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీచేయాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు ఆయిల్ కందిపప్పు క్వాంటిటి పెంచాలని మెనూచార్జీలు పెంచాలి. ఉచితంగా గ్యాస్ సరఫరాచెయ్యాలి,ప్రీ స్కూల్ బలోపేతం చేయాలి,ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి,5 సంవవత్సరాల్లోపు పిల్లలందరూ అంగన్వాడీసెంటర్లో ఉండాలని జీవో ఇవ్వాలని కోరారు. ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలి అనే డిమాండ్స్ పై ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వినతిపత్రం అందించిన వారిలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రేపల్లె ప్రాజెక్ట్ అధ్యక్షురాలు కే. రత్నకుమారి,గౌరవాధ్యక్షులు సిహెచ్.మణిలాల్ తదితరులు పాల్గొన్నారు.




## శనగ పంటలో బెట్ట నివారణ చర్యలు చేపట్టాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: శనగ పంటలో బెట్ట నివారణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. మండలంలోని బొమ్మనంపాడు మరియు జార్లపాలెం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ శనగ లో 30 నుండి 40 రోజుల మధ్య స్ప్రిక్లర్ల ద్వారా తడి అందిస్తే మంచిది అవకాశం ఉన్న రైతులు తడి అందించాలని సూచించారు.మల్టీ కె (పొటాషియం నైట్రేట్ ) ఒక కేజీ మరియు నానో యూరియా 500 ఎం ఎల్ లు ఎకరాకు పిచికారీ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమం లో నాగులపాడు సొసైటీ అధ్యక్షుడు ఏనుగంటి వెంకట్రామయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు దినేష్ సాయి, షేక్ మహబూబ్ సుభాని , ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న పంటలో నివారణ చర్యలు వ్యవసాయ శాఖ

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల మండలం బుర్లవారి పాలెం, పిట్టువారిపాలెం సహా పలు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ చీరాల మండలంలో 2,200 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు జరిగినట్టు తెలిపారు. ప్రస్తుతం పంటలో కాండం తొలుచు పురుగు ఆశించినట్లు వెల్లడించారు. మొదట ఆకుల్లో రంధ్రాలు, తరువాత కాండం ఎండిపోవడం వంటి నష్టం జరుగుతుందని అన్నారు. నివారణకు ఎకరానికి ఏడు ట్రైకోగ్రామ కార్డులు అమర్చాలని, పురుగు ఉధృతి అధికమైతే ఎకరానికి 10 కిలోల కార్బోఫురాన్ 3%+% వాడాలని సూచించారు.

## డ్రగ్స్‌కు మాదక ద్రవ్యాలకు దూరంగా యువత ఉండాలి




పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా చందోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్ ప్రముఖ సూచనలు చేశారు. యువత ఏ విధంగానైన డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వలన శారీరక మానసిక ఆరోగ్యంలో తీవ్ర నష్టం కలుగుతుందని ఆయన హెచ్చరించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరు ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తగా ఉండి, అనుమా నాస్పద లింకులు క్లిక్ చేయకూడదని సూచి ంచారు. దొంగతనాలు, చోరీలు జరగకుండా ప్రతి ఇంటి ముందు, వ్యాపార కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. చిన్నపిల్లల చేత వాహనాలు నడపనివ్వకూడదని స్పష్టం చేశారు. వాహనాన్ని నడిపే ప్రతి వ్యక్తి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. రెండు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, తమ భద్రతను నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరిం చారు.తన ప్రసంగంలో ప్రజలు చట్టాలను పాటించి, సమాజ అభివృద్ధికి భాగస్వాములు కావాలని ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్ కోరారు.



## రైతులు ఆధార్ నెంబర్ నమోదు చేసుకోవాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతు తొలుత తన ఆధార్ నెంబర్ నమోదు చేయాల్సి ఉంటుందని మండల వ్యవసాయ శాఖ అధికారి అవ్వారు మహేష్ బాబు సూచించారు. మంగళవారం మండలం లోని అరవపల్లి నల్లూరు గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ అనంతరం రైతు పేరు ధృవీకరించాల్సి ఉంటుందన్నారు. ఆ తర్వాత ధాన్యం విక్రయించి దలచిన కొనుగోలు కేంద్రం పేరు ఎంచుకుని వాటి వివరాలకు జవాబులు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. అన్నీ పూర్తయ్యాక ఓ ప్రత్యేక సందేశం ద్వారా రైతులకు తన ధాన్యం విక్రయించాల్సిన స్లాట్ బుక్ అయినట్లు కూపన్ కోడ్ వస్తుందని ఆయన సోదాహరణగా వివరించారు. దీంతో రైతు సులభంగా తన ధాన్యం విక్రయించే తేదీ, సమయాన్ని బట్టి తాను ఎంచుకున్న కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి సులభంగా ధాన్యాన్ని అమ్ముకోవచ్చునని సూచించారు. తేమశాతం 17% ఉంటే వరి క్వింటాకి సాధారణ రకం (కామన్) 2369/- రూపాయలు. గ్రేడ్ ఏ రకము 2389/- 24 గంటల లోపు డబ్బులు రైతులు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లక్ష్మణ సాయి , బేబీ సరోజినీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో పనిచేసే సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ మాస్టర్ ప్లాన్‌పై అవగాహన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ మాస్టర్ ప్లాను పై ఈ నెల11 వ తేదీన మధ్యాహ్నం 03:00 గంటలకు కౌన్సిల్ హాల్ నందు అన్ని రాజకీయ పార్టీలకు ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు, పట్టణ ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనదని మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి తెలిపారు . మంగళవారం తన ఛాంబర్ లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అభ్యంతరాలు ఉంటే తెలియపరచుటకు జనవరి 4వ తేదీ వరకు గడువు పెంచినట్లు తెలిపారు. మాస్టర్ ప్లాన్ విధివిధానాలపై ఈ నెల 11వ తేదీన పురపాలక సంఘ కార్యాలయంలో ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామని మునిసిపల్ కమిషనర్ .జి.రఘునాథరెడ్డి అన్నారు. పట్టణ ప్రజల వినతులు, ప్రముఖులు,ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు పట్టణ కు సంబంధించిన మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ పై పురపాలక సంఘ కార్యాలయంలో 11వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు సమావేశం ఏర్పాటు చేశామని ప్రజలందరూ పాల్గొని మాస్టర్ ప్లాన్ రూపొందించుటకు సలహాలు,సూచనలు తెలియజేయాలని కోరారు. ప్రధానంగా మాస్టర్ ప్లాన్ విధానంపై అభ్యంతరాలు తెలపడానికి జనవరి 4వ తేదీ వరకు గడువు పెంచామని ఏమైనా అభ్యంతరాలు తెలిపేవారు జనవరి 4వ తేదీ లోపు మీ అభ్యంతరాలను రాతపూర్వకంగా తెలియచేయాలనీ కోరారు



## బాపట్ల జిల్లా మైనార్టీ కార్యదర్శిగా షేక్ సుభాని నియామకం

బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా మైనార్టీ కార్యదర్శిగా చీరాలకు చెందిన షేక్ సుభానిని రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాదర్ భాషా నియమించారు. ఈ నియామకాన్ని జిల్లా నాయకులు, కార్యకర్తలు స్వాగతించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబుకీ అలాగే రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాదర్ భాషాకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు షేక్ సుభాని పేర్కొన్నారు.


## గోడపత్రికను ఆవిష్కరించిన సిఐటియు నాయకులు



రేపల్లె మేజర్‌న్యూస్: విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిల భారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సిహెచ్ మణి లాల్ కోరారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మణి లాల్ మాట్లాడుతూ డిసెంబర్ 31 తేదీ నుంచి జనవరి 4 వరకు జాతీయమహాసభలు విశాఖ పట్నంలో జరగనున్నాయన్నారు. ఈ మహాస భలకు దేశవ్యాప్తంగా 2000 వేలు మంది ప్రతినిధులు,10 దేశాలు నుంచి కార్మికసంఘాలు నాయకులు హాజరు కానున్నారన్నారన్నారని తెలిపారు. జనవరి 4న లక్షలాది మందితో బహిరంగసభ డిసెంబర్ 27 నుంచి జనవరి 2 తేదీ వరకు సాంస్కృతిక ఉత్సవాలు జరగనున్నాయని తెలిపారు.సాంస్కృతిక ఉత్సవాలకు ప్రముఖ సినీ నటులు ప్రకాశ రాజ్,సుద్దాల అశోక్ తేజ్,సింగర్ మంగ్లీ మరి కొంతమంది హాజరు కానున్నారని తెలిపారు. మహాసభల్లో కార్మికులను బానిసలుగా చేసే లేబర్ కోడ్లు రద్దు కోసం, సమానపనికి సమాన వేతనం ఇవ్వాలనీ,కనీస వేతనం నెలకు రూ.26,000/-లు ఇవ్వాలనీ, స్కీం వర్కర్లను, కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్, డైలీ వేజ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఈ పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియు రేపల్లె నియోజకవర్గస్థాయి నాయకులు కే. ఝాన్సీ,కే.రత్నకుమారి,డి.అగస్టీన్,కె. చిట్టిబాబు,యు. రామకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

బాపట్ల, మేజర్‌న్యూస్ : బాపట్ల పట్టణంలోని ఉప్పరపాలెం కు చెందిన ఉసిరికాయల శివ రామ 24 సం తండ్రి శ్రీను మంగళవారం చిల్ రోడ్డు సెంటర్ లో స్కూటీ పై వస్తున్న యువకుడినీ లారీ ఢీ కొనడంతో తీవ్ర గాయాలైన వ్యక్తిని స్థానికులు బాపట్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగింది . వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లుగా ధ్రువీకరించారు.బాపట్ల పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





## ఘనంగా వైఎస్ భారతి జన్మదిన వేడుకలు

రేపల్లె,మేజర్‌న్యూస్: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి జన్మదిన వేడుకలు మంగళవారం పట్టణంలోని వైయస్సార్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వైయస్ భారతికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ కరేటి శేషగిరి మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. వ్యాపార బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ జననేత వైయస్ జగన్ ప్రతి అడుగులోనూ తోడుగా నిలుస్తున్నారని అభినందించారు. ఈకార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ పార్టీ మహిళా కన్వీనర్ వీసం నాగలక్ష్మి,రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సజ్జా పద్మావతి, పట్టణ మహిళా కన్వీనర్ బండ్రెడ్డి ఉమారాణి, రేపల్లె నియోజకవర్గం ఆర్టిఏ విభాగ అధ్యక్షురాలు చందోలు నాగలక్ష్మి, రేపల్లె నియోజకవర్గ అంగన్వాడి విభాగ అధ్యక్షురాలు అనంతలక్ష్మి,చదలవాడ శ్రీలక్ష్మి, మూడో వార్డు కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు, అబ్దుల్ ఖుద్దుస్, వైయస్సార్ పార్టీ మహిళా నాయకులు వాణి, సబ్జా పావని, కవిత, లక్ష్మి, అరుణ, ఆషా పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నిఘా నేత్రాలు: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల




విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ఏ రంగాలపై ఆసక్తిగా ఉన్నారో, అందులో ఉద్యోగ అవకాశాలు ఉన్న వాటిపై ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. విద్య అనుబంధ రంగాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమావేశం నిర్వహించారు. నేటి పౌరులుగా ఎదగాల్సిన విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ చెప్పారు. విద్యారంగంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. కనీసం రెండేసి కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లోని ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలన్నారు. ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం సమర్థంగా నిర్వహించాలన్నారు. భావి భారత పౌరులుగా ఎదిగే విద్యార్థులకు విద్యాబుద్ధులు చెప్పే పాఠశాలలు ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ నేపథ్యంలో పాఠశాలలపై పర్యవేక్షణ మరింత పెరగాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, జూనియర్ కళాశాలలపై పర్యవేక్షణ పెరగాలన్నారు. ప్రతి డిగ్రీ కళాశాలలో ఎన్ సి సి తప్పనిసరిగా ఉండాలన్నారు. కళాశాలలో తరచుగా జాబ్ మేళా నిర్వహించాలన్నారు. స్వర్ణాంధ్ర విజన్ బాపట్లలో భాగంగా విద్యా రంగంలో కెపిఐసి పక్కాగా సాధించాలన్నారు. అధికారులలో నిర్లక్ష్యానికి తావు లేకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డీఈవో పురుషోత్తం, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని రాజదిబోరా, బిసి సంక్షేమ శాఖ అధికారిని శివలీల, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి జి.అబ్బులు, తదితరులు పాల్గొన్నారు.



## కోటి సంతకాల ఉద్యమం విజయవంతం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గంలో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు జరుగుతున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమంకు ప్రజలు విశేష స్పందన చూపారు. మొత్తం 63,270సంతకాలుసేకరించామని వైఎస్ఆర్సిపి చీరాల ఇంఛార్జి కరణం వెంకటేష్ బాబుతెలిపారు. రామకృష్ణాపురం క్యాంపు కార్యాలయంలో నేతలతో సమావేశం అనంతరం మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. కోటి సంతకాల ఉద్యమం ద్వారా అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వాటిపై చర్యలు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు.చీరాల ప్రజలు చూపిన ఉత్సాహం తమ బృందానికి ప్రేరణగా నిలిచిందని వెంకటేష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు అద్దంకి రెడ్డి, సుబ్బారావు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు,గవిని శ్రీను, డాక్టర్ బాబురావు, రమణా రెడ్డి, కబీర్, మున్నం కిరణ్ రెడ్డి, చిరంజీవి మాస్టర్, రాంబాబు, గోశాల అశోక్,బట్టు పోతురాజు,అనుబంధ విభాగాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, టౌన్ గ్రామ నాయకులు, మహిళా, యువజన విభాగాల సభ్యులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వానికి నాయీబ్రాహ్మణుల కృతజ్ఞతలు

రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని క్షవర శాలలకు ఉచితంగా 200 యూనిట్లు విద్యుత్తు అందించడం అభినందనీయమని ఏపీ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ద్రాక్షారపు సూరిబాబు అన్నారు మంగళవారం పట్టణంలోని క్షవర వృత్తిదారులు ఉచిత విద్యుత్తు కావలసిన సంబంధిత దరఖాస్తులను విద్యుత్ శాఖ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీస్ ప్రభుత్వ వసతి గృహాలు వైద్య శాఖల లో ఖాళీగా ఉన్న క్షవర వృత్తిదారుల పోస్టులను భర్తీ చేయాలని కోరారు స్థానిక ఎన్నికలలో నాయి బ్రాహ్మణులకు కూడా తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు నాయి బ్రాహ్మణ పై ఉత్తిపరమైన దోషం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు యడ్లపల్లి కిషోర్ బాబు, కే అప్పారావు, విజయ్, కే శివయ్య, కే సుబ్రహ్మణ్యం, కొలిజేటి శివ బాలాజీ, కొడాలి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## బైకు లారీ ఢీకొని ఒకరి మృతి



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణం లోని చిల్ రోడ్ సెంటర్లో మంగళ వారం స్కూటీపై వెళుతున్న వ్యక్తిని లారీ అతివేగంగా ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని స్థాని కులు ఏరియా వైద్యశాలకు తరలిం చగా అతను అప్పటికే మృతి చెంది నట్లు వైద్యులు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు చీలురోడ్డు సెంటర్ నుండి పాత బస్టాండ్ వైపు స్కూటీపై వెళుతున్న శివరామకృష్ణ (22) ఇతను చీల్ రోడ్డు సెంటర్ లోనే బజ్జీల బండి నిర్వహిస్తుంటారు ఇతని తండ్రి దివ్యాంగుడు, బాపట్ల నుండి పొన్నూరు వైపు వెళుతున్న లారీ వేగంగా దూసుకొచ్చి బలంగా స్కూటీని ఢీకొట్టింది తీవ్ర రక్తస్రావం కావడంతో స్థానికులు ఏరియా వైద్యశాలకు తరలించారు అతను అప్పటికే మరణించాడని డాక్టర్లు చెప్పడంతో అతని తండ్రి కన్నీరు మున్నీర య్యారు, అప్పటివరకు బజ్జీల బండి దగ్గర వ్యాపారం నిర్వహిస్తున్న అతను లారీ ప్రమాదంలో చనిపోయాడు అని తెలియడంతో చుట్టుపక్కల వారు ఉలిక్కిపడ్డారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

- ఐదుగురు అరెస్టు - రూ.4,200 స్వాధీనం

చిన్నగంజాం , మేజర్‌న్యూస్ : చిన్నగంజాం మండలం పెదగంజాం పంచాయతీ పరిధిలో నడుస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు మంగళవారం ఆకస్మిక దాడి చేశారు. ఎస్సై రమేష్ నాయకత్వంలో సిబ్బంది మెరుపు దాడి చేసి అక్కడ పేకాటలో నిమగ్నమైన ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 4,200 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో అసహజిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నట్లు ఎస్సై రమేష్ హెచ్చరించారు. దాడిలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణ సరికాదు

- మాజీ ఎమ్మెల్యే కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్: వైద్య కళాశాలలను ప్రైవేట్ పరం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరికాదని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ పరశీలకులు కదిరి బాబురావు అన్నారు. మంగళవారం కనిగిరి పట్టణంలో నూతనంగా నిర్మించనున్న క్యాంపు కార్యాలయం వద్ద ఆయన మాట్లాడారు. వైద్య కళాశాలలో ప్రైవేటుపరం చేయటం వల్ల ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు తీవ్ర నష్టదాయక మన్నారు. వైద్యా కళాశాలను ప్రవేట్ పరం చేయడం పై నియోజకవర్గాలలో జరిగిన కోటి సంతకాల సేకరణ పత్రాలను ఈనెల 10 న జిల్లా కేంద్రాలకు పంపనున్నట్లు, ,15 న జిల్లా కేంద్రం నుండి తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి పంపడం జరుగుతుందన్నారు. కనిగిరి నియోజ కవర్గం వైసీపీ ఇంచార్జ్ దద్దాలనారాయణ సారథ్యంలో కోటి సంతకాల సేకరణ పూర్తయిందని వాటిని 10న ఒంగోలు పార్టీ కార్యాలయంలో అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మాజీ కౌన్సిలర్లు షేక్ ఫయాజ్, పోలిచర్ల రహీం బాషా, ఎం.నారాయణరెడ్డి, ఎం.కాశిరెడ్డి, కదిరి రమణయ్య, ముత్యాల ప్రతాప్, పలువురు నాయకులు ఉన్నారు.

## ఆఖరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తుపాన్లు, వర్షాలు అన్నదాతలను ముంచేస్తే ప్రకృతి వైపరీత్యాలకు మించి రైతన్నలను దళారీ వ్యవస్థ దగా చేస్తోందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు అన్నారు.మంగళవారం ఆయన భట్టిప్రోలు మండల పరిధిలోని వరిపంట పొలా ల రైతులను కలిసారు వారు పడుతున్న ఇబ్బం దులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆర్బీకేలో రైతు ధాన్యం శాంపిళ్లు 17 శాతం లోపు తేమ చూపిస్తుంటే,అదే ధాన్యం మిల్లుకు చేరేసరికి 21శాతం,22 శాతానికి పెరిగిపోతో ందని, ఫలితంగా ఒక్కో పాయింట్ కు కేజీలకు కేజీల చొప్పున ధాన్యాన్ని కోత వేస్తున్నప్పటికి ఈ ప్రభుత్వం కనీసం పట్టించుకోవట్లేదన్నారు. పంట కోసి రోజుల తరబడి ఆరబెట్టినా తేమ శాతం తగ్గలేదని దళారీల వ్యవస్థ కుటిల సాకు లు చెబుతూ రైతులను నిలువు దోపిడీకి గురి చేస్తోందని అశోక్ బాబు మండిపడ్డారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో పని చేయాల్సిన కొనుగోలు కేంద్రాలు(ఆర్ ఎస్ కే లు,సహకార సంఘాలు) ఎక్కడి కక్కడ కూటమి నాయకుల కనుసైగలలో చిక్కుకుపోయాయని,ఫలితంగా ధాన్యం అమ్ముకునేందుకు రైతులు నానా అవస్థలు పడాల్సిన దుస్థితి నెలకొందని,దళారీని దాటుకుని వెళ్లే పరిస్థితి లేక పోవడంతో అయినకాడికి విక్రయించి రైతులు మౌనంగా కుమిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అశోక్ బాబు తో భట్టిప్రోలు మండల కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు,వైసీపీ బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి సయ్యద్ సిరాజుద్దీన్, నాయ కులు తలకోల యలమంద,జల్లి జోషీకాంత్, యన్నం సురేష్, కొతరపు ప్రసాద్,వేల్పూరి నాగేశ్వర రావు, రవి,జయకృష్ణ,సుమంత్ తదితరులున్నారు.

## కరణం వెంకటేష్‌కు మైనార్టీ నాయకుల సత్కారం




బాపట్ల, మేజర్‌న్యూస్: చీరాల మండలం రామకృష్ణాపురంలో మంగళవారం జరిగిన వైఎస్ఆర్సిపి పార్టీ సమావేశంలో, చీరాల నుండి బాపట్ల జిల్లా మైనార్టీ పదవులు పొందిన షేక్ సుభాని, షేక్ సలాం, షేక్ అలీ సాహెబ్ లు చీరాల వైసీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు ను ఘనంగా సత్కరించారు. మైనార్టీలకు పార్టీ అందిస్తున్న గుర్తింపు, సమాన అవకాశాలంది ంచడంలో వెంకటేష్ బాబు చేస్తున్న కృషిని నాయకులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ హుమయున్ కబీర్, షేక్ ఖాదర్ భాష, షేక్ సిరాజ్, కైసర్, షేక్ బాజీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు పిపిపి కి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణలో భాగంగా బాపట్ల నియోజకవర్గం నుండి 64.800 సంతకాలు సేకరించడం జరిగిందని వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. మంగళవారం పట్టణంలోని రథంబజారు వైఎస్ఆర్సిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బాపట్ల జిల్లా వ్యాప్తంగా సేకరించిన సంతకాలు రేపు బాపట్ల చేరుకుంటాయి అని, రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన శతకాలు ఈనెల 15న రాష్ట్ర గవర్నర్ కు వైయస్సార్సీపి పార్టీ అధినేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోసమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 15న పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కోన తెలిపారు ఈ ర్యాలీ లో పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల వారు పాల్గొని సహకరించండి ఈ ర్యాలీని జయప్రదం చేయండి అని కోరారు. సమావేశంలో పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి దివ్యాంగుల అధ్యక్షుడు చల్లారామయ్య జోగి రాజా చెంచయ్య నారాయణరెడ్డి పౌలేసు తదితరులు పాల్గొన్నారు.



## డ్వాక్రా మహిళలు ఉత్పత్తిదారులుగా ఎదగాలి

కర్లపాలెం, మేజర్ న్యూస్. డ్వాక్రా మహిళలు తీసుకొన్న రుణాలు సక్రమంగా చెల్లిస్తూ ఉత్పత్తిదారులుగా ఎదగాలని యూనియన్ బాంక్ నరసరావుపేట రీజనల్ హెడ్ మాధురి అన్నారు. కర్లపాలెం శ్రీ వాసవి ఆర్య వైశ్య కల్యాణ మండపంలో డ్వాక్రా యానిమేటర్లు ,గ్రూప్ సభ్యుల తో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాధురి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే వారికి,విద్యా, స్వానిధి, ముద్రా, గృహ, వాహన తదితర అవసరమైన వారికి లోన్ లు కూడా మంజూరు చేస్తామని తెలిపారు. ప్రతి నెల 5 లోపు గ్రూప్ రుణాన్ని సకాలం లో చెల్లించిన వారిని ఉత్తమ గ్రూప్ లగా ఎంపిక చేసి లీడర్లను దుశ్శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం, బాపట్ల యూనియన్ బ్యాంక్ మేనేజర్ లు కె మానస, కమలాకర్, డ్వాక్రా సి సి లు శివ కోటేశ్వరరావు, రాఘవ,సిబ్బంది భాను,శ్రీనివాసరావు, సందీప్,బి సి పాయింట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# మహిళలపై అత్యాచారాలు నియంత్రించాలని ప్రతిజ్ఞ




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శక్తి సదన్‌లో వరల్డ్ ఆరెంజ్ డే, యువతులపై జరిగే అత్యాచార వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మహిళలందరూ ఆరెంజ్ రిబ్బన్లు ధరించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు బాలికలపై హింస వ్యతిరేక దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి ప్రకటించిన నేపథ్యాన్ని పురస్కరించుకొని ప్రపంచ ఆరెంజ్ డే అనే నిదానంతో ఐక్యరాజ్యసమితి సమితి ఇచ్చినటువంటి పిలుపుమేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఆరెంజ్ డే అంటే ఆరెంజ్ కలర్ శాంతికి క్రియే టివిటీకి సింబాలిజంగా వాడతారని బాలికలపై జరిగే అత్యాచారాలు నిరోధించి ప్రపంచమంతా శాంతి యుతంగా ఉత్సాహంగా ఉండాలని ఐక్యరాజ్యసమితి ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని సభకు అధ్యక్షత వహించిన సమితి రాష్ట్ర అధ్యక్షురాలు తేళ్ల అరుణ అన్నారు. స్త్రీలు తమ ఆత్మ గౌరవం కాపాడుకునేం దుకు తాము చైతన్యవంతం కావాలని ఎక్స్ ఎంపీపీ, నాళం నరసమ్మ అన్నారు. యువతులు అవకాశాలు అందిపు చ్చుకునేందుకు కావలసిన రక్షణను సమాజం కల్పించాలని అందుకు యువతులు ధైర్యంతో ముందడుగు వేయాలని సమితి కోశాధికారి బీరం అరుణ అన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి సదన్ సిబ్బంది సిహెచ్ కనక దుర్గ, గుంటూరు శ్రీదేవి, పి.నాగేం ద్రమ్మ తదితరులు పాల్గొన్నారు. అందరూ ముక్తకంఠంతో బాలికా చైతన్యం కోసం ప్రతిజ్ఞ చేశారు.



## వ్యవసాయ కళాశాల విద్యార్థులతో విత్తన శుద్ధి, అవగాహన

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని రామచంద్రపురం గ్రామంలో గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు రామచంద్రపురం గ్రామంలో వరి విత్తన శుద్ధీకరణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం కేవీకే, దర్శి ఆధ్వర్యంలో చేపట్టబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కె.దినేష్, జే.దుర్గ ప్రసాద్, బి.చైతన్య, ఎస్.మణికంఠ, ఎ.దత్తాత్రేయ, జి.దుర్గబాబు వెంకట్ పాల్గొని రైతులకు బయోఫంగిసైడ్ సూడోమోనస్ ఫ్లోరోసెన్స్‌ను ఉపయోగించి విత్తన శుద్ధీకరణ విధానాన్ని ప్రదర్శించారు. వరి విత్తనాన్ని నాటే ముందుసూడోమోనాస్ ఫ్లోరోసెన్స్‌తో శుద్ధి చేయడం వల్ల మొలకెత్తే శాతం పెరగడం, నేలలోని హానికర కండువులు, వ్యాధుల ప్రభావం తగ్గడం, మొక్కల ఆరోగ్యం మెరుగుపడడం వంటి ప్రయోజనాలను విద్యా ర్థులు రైతులకు వివరించారు. ప్రాక్టికల్ డెమో ద్వారా రైతు లు విత్తన శుద్ధీకరణ పద్ధతులను ప్రత్యక్షంగా గమనించారు.

## ఎయిడెడ్ విద్యార్థులకు మెటీరియల్ ఇవ్వకుండా ఎలా : టీచర్స్ గిల్డ్

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ డిమాండ్ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రస్తుతం పని చేయుచున్న 80 ప్రాథమిక 22 ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఒకటి నుంచి 5వ తరగతి వరకుచదివే పేద విద్యార్థులకు మెటీరియల్ ఇవ్వకుండా గ్యారంటీ ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీ ప్రోగ్రాం ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ఏ విధంగా ఎయిడెడ్ పాఠశాలలలో జరపాలి అని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వ శిక్ష అభియాన్ వారిని ఎన్నిసార్లు అడిగినా ఎయిడెడ్ విద్యార్థులకు సంబంధించి ఎఫ్ఎల్ఎన్, తరల్ కిట్లు స్పోర్ట్స్ మెటీరియల్ ఇవ్వలేదని అదేవిధంగా డిసెంబర్ 5న జరిగిన మెగా పేరెంట్స్ మీటింగ్‌కు సంబంధించిన నిధులు విడుదల చేయలేదని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే.వెంకట్రావు, ప్రభాకర్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు.

## 12న కలెక్టరేట్ వద్ద అంగన్వాడీల ధర్నా



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మార్కాపురం సిడిపిఓ నోటీసు తీసుకోవడానికి నిరాకరించడంతో ఆఫీస్‌లో 12వ తేదీన ధర్నా జయప్రదం చేయాలని ఆఫీస్ ముందు వినతిపత్రంను గోడకు అంటించిన అంగన్వాడిలు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డీకేఎం రఫీ, ఏఐటీయూసీ జిల్లాకార్యదర్శి ఎస్కే కాసిం మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో 42 రోజులు సమ్మె సందర్భంగా వేతనాలు పెంచలేదు. ఆ సందర్భంగా మేము అధికారంలోకి వస్తే వేతనాలు పెంచుతామని అధికారంలో వచ్చి 18 నెలలైనా ఒక్క రూపాయి కూడా పెంచలేదని అన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడిల ఫోన్ యాప్స్ అన్నీ కలిపి ఒక యాప్‌గా చేయాలని, 5జి ఫోను ఇవ్వాలని, గ్రాడ్యుటి విధివిధానాలు ప్రకటించాలని, పని భారం తగ్గించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడీలకు అమలు చేయాలని అన్నారు. లేబర్ కోర్సును రద్దు చేయాలని రాష్ట్రంలో అమలు చేయవద్దని అన్నారు. అంగన్వాడి సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించి పరిష్కరించాలని అన్నారు. కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలు అంగన్వాడీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేణుక, ప్రభావతి, లక్ష్మి, వాసవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కెల్లంపల్లి, పసుపుగల్లు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిరుమల రావు మాట్లాడుతూ పసుపుగల్లు సొసైటీ ఆధ్వర్యంలో కెల్లంపల్లి, పసుపుగల్లు రైతు సేవ కేంద్రములలో వరి ధాన్యాల కొనుగోలు కేంద్రం ద్వారా వరి సాగు చేసిన రైతులు ధాన్యాన్ని అమ్ముకోవచ్చునని తెలియజేశారు. ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని క్వింటాల్ వరి 2389 రూపాయలుగా ఉందని రైతులందరూ మద్దతులకు పంటలు అమ్ముకోవాలంటే రైతులు తప్పనిసరిగా ఈ-పంటలో పంటల వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. రైతులు రైతు సేవ కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు లేదా గ్రామ ఉద్యాన సహాయకులు వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకుంటే కనీస గిట్టుబాటు ధరకు అమ్ముకోవచ్చు అన్నారు. రైతులు రైతు సేవ కేంద్రం తీసుకువచ్చే పంటలకు కనీస నాణ్యత ప్రమాణాలు ఉండేలా చూసుకోవాలన్నారు. మండలంలో 3 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని ముండ్లమూరు ,పసుపుగల్లు, బోప్పుడివారిపాలెం సొసైటీ ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ కీర్తి, గ్రామ వ్యవసాయ సహాయకులు విజయ నిర్మల, వీరాంజనేయులు, గ్రామ ఉద్యాన వన సహాయకులు సువర్చల, ఆత్మా విభాగం బి.టి.యం శేషయ్య, ఎటిఎం రామిరెడ్డి ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.




## పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి: డిఎస్పీ

కనిగిరి, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలో పెండింగ్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలని కనిగిరి డిఎస్పీ పి.సాయి ఈశ్వర్ యస్వంత్ అన్నారు. మంగళవారం కనిగిరి సబ్-డివిజన్ కార్యాలయంలో నెలవారీ క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ ,ప్రాపర్టీ నేరాలు డిటెక్షన్, లోక్ అదాలత్‌లో పరిష్కారం కానున్న పెండింగ్ కేసుల వివరాలు, పెండింగ్ ఛార్జ్ షీట్లు, విచారణ కేసులు, వారంట్ల అమలు, మహిళలు, పిల్లలపై నేరాల నివారణ, షీ టీమ్స్ పనితీరు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల అమలు తదితర అంశాలు అన్ని స్టేషన్లలో నేరాల నమోదు, డిటెక్షన్ రేటు పెంపు, ప్రజలకు త్వరిత న్యాయం అందించే దిశగా డిఎస్పీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో సీఐ ఉప్పు శ్రీనివాసులు, ఎస్సైలు పాల్గొన్నారు.



## వైసిపి 84 వేల సంతకాల సేకరణ

మార్కాపురం, మేజర్‌న్యూస్: మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ వైకాపా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మార్కాపురం నియోజకవర్గంలో నేటి వరకు 84 వేల సంతకాల సేకరణ జరిగింది. అందులో భాగంగా నేడు మెడికల్ కాలేజీలును ప్రైవేటీకరణ కు వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ సీపీ కోటి సంతకాల సేకరణ విజయవంతంగా నిర్వహించి గ్రామ గ్రామాన మరియు పట్టణ వార్డులో ఎంతో ఘనంగా నిర్వహించారు. నియోజక వర్గంలో కోటి సంతకాల సేకరణ పూర్తయినా సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జి అన్నా వెంకట రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం మార్కాపురం వైయస్సార్సీపి పార్టీ ఆఫీసులో పరిశీలనకు విచ్చేసిన ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి రమణారెడ్డి, నియోజక వర్గం అన్ని మండల పార్టీ అధ్యక్షులు వివిధ హోదాలో ఉన్నటువంటి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి: ఏఓ మధుబాబు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రైతులు వేసిన పంటలకు తగుజాగ్రత్తలు తీసుకుని సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి పి.మధుబాబు అన్నారు. మంగళవారం మండలంలోని అరివేముల, కొండబోయినపల్లె గ్రామాల్లో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వరినాట్లు, కంది పంటలను పరిశీలించి వరినాటుకు ముందు భూమిని సారవంతం చేయాలని అదేవిధంగా వరిపంటలో ఆకు ముడత తెగులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పి.యం.కిసాన్, అన్నదాత సుఖీభవ పథకానికి రైతులు ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని ఏఓ తెలిపారు. ఏఓ మధుబాబు, ఏఇఓ పి.శ్రీనివాసులు, వ్యవసాయ సహాయకులు రమేష్, రైతులు పాల్గొన్నారు.

## మోడల్ కమ్యూనిటీ లెవెల్ ఫెడరేషన్ ప్రణాళికపై శిక్షణ




కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలం మహిళా సమైక్య మోడల్ కమ్యూనిటీ లెవెల్ ఫెడరేషన్‌గా రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో మండలాన్ని మోడల్‌గా ఎంచుకొని పనిచేయడానికి మంగళ వారం నుండి శుక్రవారం వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఏపిఎం బలగాని శ్రీనివాస ప్రసాద్ తెలియజేశారు. అందులో భాగంగానే మంగళవారం మండలంలోని అన్ని గ్రామ సంఘాల నుండి ఒక్కొక్క ప్రతినిధిని శిక్షణకు హాజరయ్యే విధంగా ప్రధానక రూపొందించుకొని శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి సభ్యురాలు వ్యక్తిగత, కుటుంబ, గ్రామ సంఘాల ప్రస్తుత స్థితి నుండి మెరుగైన స్థితికి రావడానికి రాబోవు 5 సంవత్సరాలలో ఏ ఏ కార్యక్రమాలు నిర్వహించు కోవాలో ప్రణాళికలు తయారు చేసుకోవాలో శిక్షణ జరిగింది. ఈ కార్యక్రమంలో డిపిఎం ఐబి లక్ష్మీ రెడ్డి, ఏపిఎం బి.శ్రీనివాస ప్రసాద్ , మండల అధ్యక్షురాలు వంగివరపు ఏసమ్మ, సీసీలు రామారావు, సుధాకర్, ఝాన్సీ , అకౌంటెంట్ హర్షణ, వివో ఏలు గ్రామ సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలి




కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిరాల, ఎన్.గొల్లపల్లి గ్రామ రైతు సేవా కేంద్రాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాల్లో సాగుచేసిన శనగ, కంది పొలాలను పరిశీలించారు. ఈ సంధర్భంగా మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులబ్దీన్ మాట్లాడుతూ రబీలో సాగు చేసిన అన్ని పంటలను రైతులు గ్రామాలలో ఉన్న రైతు సేవ కేంద్రం సిబ్బంది దగ్గరకు వెళ్లి పంట నమోదు చేయించుకోవాలన్నారు. మన గ్రామ రైతు సేవా కేంద్రంలో సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు తీసుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం మినుము, శనగ,వరి, బొబ్బర మొదలగు పైర్లలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు వివరించారు. ఉద్యానవన అధికారి విష్ణు ప్రియ మాట్లాడుతూ ప్రస్తుతం డ్రిప్, స్ప్రింక్లర్లు రాయితీపై అందిస్తున్నామని రైతులకు వివరించారు.

## రాష్ట్రపతి అవార్డు గ్రహీత పొదిలి రాజశేఖర్‌బాబుకు సన్మానం

దర్శి, మేజర్‌న్యూస్: వాటర్ షెడ్‌లో నీటి కుంటలతో భూగర్భ జలాలను పెంచి ఎండిపోతున్న పంటలను కాపాడి అన్నదాతల మనసులో పొదిలి రాజశేఖర్ బాబు నిలిచిపోయారని దర్శి లైన్స్ క్లబ్ సభ్యులు అన్నారు. జల ఊహ్యాంతో బీడు భూములకు నీళ్లు అందించాడని, చక్రంలో సేమ్ చెప్పుకుంటలో చెక్ డ్యాములు, సేద్యపు కుంటలు, కాలువ గట్ల నిర్మాణంతో లక్షలాది రైతుల కష్టాలను తీర్చాడని వాటర్ షెడ్ కమిటీలతో సంపదను పెంచి దక్షిణాది జల యోధుడిగా పేరు తెచ్చుకున్నాడు అన్నారు. ప్రతిత్మాత్మకమైన జల శక్తి అవార్డును ఇటీవల ఆయన అందుకున్నారు. దర్శి లోని శ్రీ పొట్టి శ్రీరాములు కాలేజీకి వచ్చిన రాజశేఖర్ బాబును లయన్స్ క్లబ్ ఆఫ్ దర్శి టౌన్, లైన్స్ క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ సభ్యుల ఆధ్వర్యంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత పొదిలి రాజశేఖర్ బాబును ఘనంగా సన్మానించారు.

## జనుముతో బహుళ ప్రయోజనాలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: లాభ దాయకమైన, ఖర్చు తక్కువైన పంటలను, బహుల ప్రయోజనకరమైన పంటలను ఎంపిక చేసుకొని, సాగుచేసి, రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలని మండల వ్యవసాయ అధికారి బి.ప్రసాద రావు తెలిపారు. శివరాంపురం, మల్కాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది. కార్యక్రమంలో భాగంగా జనుముతో బహుళప్రయోజనాలు, జనుము కాయలు, పూత, ఆకులయందు మంచి పోషకాలున్నందున మేకలు, గొర్రెలు, బర్రెలకు మేతగా అన్నికాలాల్లో వినియోగి ంచవచ్చని, ఏఓ తెలిపారు. మార్కెట్లో ఎప్పుడూ నుంచి డిమాండ్ ఉంటుందని తెలిపారు. జనుపనార 1 క్వింటాలు రూ.80వేలు, సాగు, ఖర్చులు కేవలము రూ.10 వేలు మత్రమే అన్నింటికి కలిపి అవుతాయని ఆయన తెలిపారు.


## ప్రతి ట్యాంక్‌కు 15రోజులకొకసారి క్లోరినేషన్ చేయించాలి




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 15 రోజులు ఒకసారి క్లోరినేషన్ తప్పనిసరిగా చేయించాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జాన్ పాన్ రాజ్ పేర్కొన్నారు మంగళవారం మండల పరిధిలోని ఎడ్లూరుపాడు జరుగుమల్లి గ్రామాలలో జల సురక్ష మాసం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ట్యాంకు పరిధిలో ఉన్న పిచ్చి చెట్లు మొక్కలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ప్రజలకు స్వచ్ఛమైన నీళు అందించే విషయంపై ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రీకారం చుట్టిందన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకుడు డి. సుబ్బారెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ నల్లమోతు వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి ఇంజనీరింగ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## ఎరువులను వాడుకుని అధిక దిగుబడి సాధించుకోవచ్చు: ఏడిఓ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రైతులు వ్యవసాయం సాగు చేసేటప్పుడు పాయిల్ హెల్త్ కార్డులో ఇట్టించినటువంటి ఎరువులను వాడుకొని ఎక్కువ దిగుబడును సాధించుకోవచ్చని సింగరాయకొండ వ్యవసాయ శాఖ అధికారి నిర్మల కుమారి పేర్కొన్నారు. అదేవిధంగా వరి నాట్లు నాలుగు వివరాలను త్వించి నాటుకోవాలని, శనగ పంటలో పురుగులు యాజమాన్యం గురించి వివరించడం జరిగిందన్నారు ఆకు ముడత, కాండం పురుగు నివారణ కొరకు తీసుకోవలసిన 200 ఎమ్మెల్యే థియేటర్‌కి వాడుకోవాలని తెలియపరిచారు.








## క్విస్‌లో ముగిసిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ - 2025

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్, అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) జాతీయ స్థాయిలో నిర్వహించిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ -2025 గ్రాండ్ ఫినాలె మంగళవారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఆతిథ్యం ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కళశాల రామానుజన్ సెమినార్ హాల్‌లో మంగళవారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. రెండు రోజుల పాటు 18 టీమ్‌లకు చెందిన 126 మంది విద్యార్థులు ప్రాబ్లమ్స్ స్టేట్ మెంట్లకు కనుక్కున్న పరిష్కారాలను జ్యూరి మెంబర్లు ఎవాల్యుయేట్ చేసి ఒక్కో ప్రాబ్లమ్ స్టేమ్ మెంట్‌లో ఒక్కొక్కరిని విజేతగా ప్రకటించారు.

### విజేతలకు బహుమతులు, అభినందనలు వెల్లువ

మెడ్, హెల్త్, బయోటెక్, స్టూడెంట్ ఇన్నోవేషన్ ఆన్ మిస్ లీనియస్, ఎనర్జీ రెన్యూవల్ అండ్ కన్జర్వేటివ్ సిస్టమ్, సస్టైనబులిటి స్టేట్ మెంట్స్‌లో ఒక్కొక్కరికి బహుమతి రాగా..ఇండియన్ హెరిటేజ్ అండ్ కల్చర్ విభాగంలో మాత్రం రెండు టీమ్‌లు బహుమతులను గెలుచుకున్నాయి. హ్యాకథాన్‌లో గెలుపొందిన జట్లకి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ డీవీఆర్ మూర్తి ఒక్కో టీమ్‌కి రూ.1.50. లక్షల నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా గెలుపొందిన జట్టులోని విద్యార్థులకు విద్యా సంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్యకల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి దేవి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏఐసీటీఈ తరపున నోడల్ ఇంఛార్జ్ డాక్టర్ శృతి భార్గవ చౌబే, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, కన్వీనర్ డాక్టర్ బుజ్జిబాబు, కో - కన్వీనర్ డాక్టర్ కేవీజే భార్గవ్ తదితరులు పాల్గొన్నారు. స్మార్ట్‌ఇండియా హ్యాకథాన్ జాతీయ స్థాయిలో 60 నోడల్ సెంటర్లలో జరుగుతుండగా వాటిల్లో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఒకటి. సాఫ్ట్ వేర్ ఎడిషన్ కి సంబంధించి మొత్తం 36 గంటల పాటు పోటీలు నిర్విరామంగా కొనసాగాయి.




## వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అవలంభించాలి

పంగులూరు, మేజర్‌న్యూస్: అధునాతన వ్యవసాయ పద్ధతులను ఉపయోగించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే విధానాన్ని ప్రతి రైతు అలవాటు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారికి సుబ్బారెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని అరికట్ల వారి పాలెం, ముప్పవరం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతి రైతు అవలంబించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చు అని అన్నారు. 740 జీవో ద్వారా నల్లబర్లి పొగాకు సాగును 2025- 26 సంవత్సరానికి పూర్తిగా నిషేధించడమైనదని తెలియజేసి ,రైతులెవరు నల్లబర్లి సాగు చేయవద్దని అట్లు చేసిన యెడల పంట తీసివేయడం జరుగుతుందని తెలిపారు. తెల్లబర్లి సాగు చేసిన రైతులు రైతు తప్పనిసరిగా సంబంధిత కంపెనీల వద్ద నుండి బాండ్ తీసుకుని మాత్రమే సాగు చేయవలసినదిగా సూచించారు. రైతులు సాగు చేసిన వరి పొలాలను పరిశీలించి ,అక్కడక్కడ ఉల్లికోడు కనిపిస్తున్నదని ,దీని నివారణకు తప్పనిసరిగా కార్బో ఫిరాన్ 3జి గులికలను ఎకరానికి 8 కేజీలు చొప్పున వరి పొలంలో నీరు తీసివేసి వెయ్యటం ద్వారా దీనిని నివారించవచ్చునని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ సహాయకులు గోపి కిరణ్, రైతులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో శిక్షణ తరగతుల్లో సానికొమ్మ తిరుపతిరెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యాలయం మంగళగిరిలో రెండవరోజు పార్టీ శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న ట్రైనర్ ఎమ్మెల్సీ చిరంజీవి రావు, ఆర్థిక శాఖమంత్రి పయ్యాల కేశవులు, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు శిక్షణ తరగతుల్లో హనుమంతునిపాడు మండల టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లలో మాదకద్రవ్యాల నిర్మూలన కోసం చర్యలు

### టౌన్ సిఐ రాంబాబు హెచ్చరిక



బాపట్ల టౌన్ న్యూస్: బాపట్ల టౌన్‌లోని ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో టౌన్ సీఐ రాంబాబు మాట్లాడుతూ యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగానిర్మూలించడమే లక్ష్యంగా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈగల్ ఐ జీపీ ఆ.కే. రవికృష్ణ ఐపీఎస్, ఈగల్ ఎస్పీ కె.ఎం. మహేశ్వర్ రాజు ఐపీఎస్, ఈగల్ ఎస్పీ నాగేష్ బాబు, జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ సూచనల మేరకు నిరంతర చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు.యువత డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు వారి పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులు లేదా చిన్నారులు డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నట్లు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే లి1972లి టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే పలువురికి ఈగల్ టీమ్ ద్వారా కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా మార్పు తీసుకువస్తున్నామని అన్నారు.డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదాన్ని అందరితో కలిసి పలికించారు.

## పర్మినెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ ఆఫ్ ప్రకాశం మెంబర్‌గా సామంతపూడి సుబ్బారావు నియామకం



ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఒంగోలు నివాసి సామంతపూడి సుబ్బారావు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో మేనేజర్ (రిటైర్డ్)గా పని చేసి అందరి ప్రశంసలు పొంది మంచి పేరు తెచ్చుకున్నారు. నవంబర్ 11వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ లోక్ అదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ ఆఫ్ ప్రకాశం మెంబర్‌గా జీవోని విడుదల చేసింది. ఈ సందర్భంగా సామంతపూడి సుబ్బారావుకి స్నేహితులు బంధువులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.